Reg. No. 1118. ఎడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 14-10 1944 No. 158

బలీయమగు కేంద్రప్రభుత్వం

దేశవిభజనకు ముఖ్యషరతు

సం. రా. కాంగ్రెసువాదుల తీర్మానం

కాన్పూరు, అక్టోబరు 12: ఎనిమిది గంటలు చర్చ జరిగినమీదట సం॥ రా॥ కాంగ్రెస్ వాదుల మహాసభవారు గాంధి - జిన్నా సంభాషణల విషయమై శ్రీ సంపూర్ణానందుగారు ప్రతిపాదించిన తీర్మానము నామోదించిరి. చర్చలో 15 మంది కాంగ్రెసు వాదులు పాల్గొనిరి. శ్రీ రాజగోపాలాచారిగారి ప్రణాళికకు అనుకూలముగా గోపీనాథ శ్రీవాస్తవగారు ప్రతిపాదించిన తీర్మానమును సభవారు నిరాకరించిరి.

యూనుగోలులనుండి జరుగుచున్న ఈ సభ నేడు సమాప్తమయ్యెను.

సంపూర్ణానందుగారి తీర్మానము

సభవారామోదించిన తీర్మాన మిట్లున్నది: "గాంధి-జిన్నా సంభాషణలు భిన్నమైనందుకు సభవారు సంతాపము జెలిబుచ్చుచున్నారు.

అన్ని పక్షములకు న్యాయము కలిగించు పరిష్కారము భారత స్వాతంత్ర్య పోరాటమున కత్యవసరమని సభవారు సంపూర్ణముగా గ్రహించుచున్నారు. ఐనప్పటికి మతము నాధారముచేసికొని జాతి నిర్మాణ మొనర్చుట, దేశమునందలి యే భాగములైనను కాలక్రమేణ పొందిన అభివృద్ధి, వికాసముల మూలకంగా తమకు సహజమగు ప్రత్యేక లక్షణములు కలిగియున్న యెడలను, ఈ భాగములు జనవాక్యం మూలకంగా ప్రత్యేకముగా నుండగోరిన యెడలను వానిని స్వతంత్ర రాజ్యములుగా నుండనిచ్చి వాని సంస్కారమునకు తగిన విధమున అభివృద్ధి నొందనివ్వకలెను. కాని వీని స్వాతంత్ర్యము కేంద్రప్రభుత్వాధికారమునకు లోబడి యుండవలెను. భారతదేశ స్వాతంత్ర్యమును, ఇతరహక్కులను రక్షించుటకు సమర్థమైన అధికారములు ఈ కేంద్ర ప్రభుత్వమునకు వుండవలెను. అంతర్జాతీయ వ్యవహారములలో భారతదేశము ఏకము, అవిభాజ్యముగా నుండవలెను. ప్రతి అధికారమును కేంద్రీకరించుట వల్ల విజ్ఞాన వికాసమునకు అంతరాయము కలిగినప్పటికి, విదేశదండయాత్రలనుండి దేశమును రక్షించగలిగినది బలీయమగు కేంద్ర ప్రభుత్వమొక్కటేయని గత పన్నెండేళ్ళుగా అనుభవమువల్ల స్పష్టమగుచున్నది."

సంభాషణలు భగ్నమైనందున ప్రజలు నైరాశ్యము జెందరాదనియు, జాతీయ స్వాతంత్ర్యమునకు మతసఖ్యత యెంత అవసరమో గ్రహించి ప్రజలను, ముఖ్యముగా కాంగ్రెస్ వాదులును ఈ దేశమునందలి అన్నిమతముల వారికి సఖ్యభావము కలిగింపబ్రయత్నింపవలెనని యు తీర్మానము కోరెను.

అ. ప్రె.

ఐక్యతాసాధనకు సురక్షితమార్గం

ఆర్థిక ప్రతిపత్తికాని రాజకీయ ప్రతిపత్తికాదు

రాధాకమల ముఖర్జీగారి ప్రసంగము

లక్నో, అక్టోబరు 12: లక్నో విశ్వవిద్యాలయంలో ప్రొఫెసరుగా వుంటున్న రాధాకమలముఖర్జీగారు నేడు యూనివర్సిటీ సోషలాజికల్ అసోసియేషనులో హిందూస్థాన్, పాకిస్థానుల ఆర్థిక ప్రతిపత్తినిగురించి ప్రసంగిస్తూ ఇలా చెప్పారు:

"నేడు భారతీయ ప్రజాకోటిని యెదుర్కొంటున్న సమస్యలలో అత్యవసర సమస్య దారిద్ర్యంకాని మతం కానే కాదు. భారతీయులమధ్య సామరస్యమును, గమ్యస్థానప్రాపకమా అయిన మార్గము ఆర్థిక ప్రతిపత్తేకాని రాజకీయ ప్రతిపత్తికాదు.

ముందు ముందు భారతదేశం పారిశ్రామికంగా ముందడుగు వేయనున్నది. ఆ ప్పుడు ప్రజాసామాన్యమంతా (హిందువులేకానీండి, ముస్లిములేకానీండి) కాయకష్ట, కాయ ఉద్యోగాలలో ఒక సమష్టి ఆర్థిక పద్ధతికి పాటుపడి, జాతీయ కనీసపుకూలిడబ్బులకోసమూ, అనువైన ఆవాసాల అనుకూలతకోసమూ, చదువులేమిని దక్కగా రూపుమాపడంకోసమూ, రైతుల స్వానుదాకీతనపు రక్షణకోసమూ గట్టిగా ప్రయత్నించేయాలి."

ఆర్థిక భవిష్యత్తు

తరువాత భారతదేశంలో పాడసూపగల ఆర్థికపరిణామ విషయమునుగురించి ఇలా చెప్పారు. "హిందూస్థాన్ పాలిటికి నూటికి 90 వంతుల బొగ్గూ, నూటికి 90 వంతుల ఇనుమూ, సమృద్ధిగా అయోమిశ్ర లోహాలూ, బాక్సయిటూ లభింపనున్నాయి. పాకిస్థాన్ పాలిటికోసి ఈకాన్య ప్రాంతానికీ, తూర్పు ప్రాంతానికీకూడా కలిపిచూచినా ఈ పదార్థాలు చాలా కొద్దిగానే ప్రాప్తమవుతాయి. ఆ ప్రాప్తమయ్యేవికూడా చాలా పట్టపుకంగా వుంటాయి. మొత్తానికి లెక్కపెట్టితే పాకిస్థాన్ ఖనిజసంపద బ్రిటిషు ఇండియాలోని ఖనిజసంపదలో నూటికి ఏర్ వంతులో మాత్రమే వుంటుంది."

ఈ మహావిషమ సమయంలో పారిశ్రామిక అధికారమే నిజమైన రాజకీయాధికారమనే సంగతి మరువరాదని ముఖర్జీగారు మరీమరీ నొక్కి చెప్పారు

కొలంబో లైటుహౌసు

కొలంబో, అక్టోబరు 12: సింహళంలో దీపాల నిబంధనల సడలింపుతో, దాదాపు నాల్గు సంవత్సరాల తర్వాత తిరిగి కొలంబో లైటుహౌసు వెలుగుచున్నది.

నియంతృత్వం కాని న్యాయవ్యవస్థ కాదు

డంబరటన్ ఓక్సు నిర్ణయాల విమర్శ

వాషింగటన్, అక్టోబరు 12: స్థానిక విదేశాంగ నీతి సమాజంవారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు: ఈ సమాజంలోనే యాజ్వెల్టు అధ్యక్షుడు ఈ నెల 21 వ తేదీనాడు ప్రసంగింపనున్నాడు.

"డంబర్టన్ ఓక్సు మహాసభవారు ప్రతిపాదించిన ప్రపంచ వ్యవస్థ పథకంలో నాలుగు రాజ్యాల సంకుచిత నియంతృత్వం క్రింద బహుసూక్ష్మంగా మారిపోవడానికి చాలా సావకాశమున్నది. శాంతిరక్షణ పేరుతో సదరు నాలుగు రాజ్యాలవారూ తమ యిష్టానుసారంగా దుర్బలరాజ్యాల వారిపై బలవంతంగా పులుమగల్గు. ఏర్పాటైన శాసనక్షేత్రం లేనందువలన తన విషయమై తాను వోటు చేయకుండా మానుకోవచ్చునన్నదే సూచనకు రష్యా అంగీకరింపనిష్టపడక పోవడం కలహానికి కారణమవ్వచ్చునని సూచకంగా చిన్న రాజ్యాలవారు భావిస్తారు."

స్టయిల్స్బ్రిడ్జెస్ అనే ఒక రిపబ్లికన్ ఇంటర్నేషనలిస్టు ఇలా అన్నాడు: "డంబర్టన్ ఓక్స్ మహాసభవారు నిర్ణయించుకొన్న కార్యప్రణాళిక చిన్నరాజ్యాలకు ప్రతికూలంగా నలుగురు పెద్దరాజ్యాలవారి చేతుల్లో మహత్తరమైన అధికారాన్ని పెట్టుతున్నది కాబట్టి ఆ కార్యక్రమం మానివేసి, ఇకకొక కొత్త మహాసభ జరిపి చిన్నరాజ్యాలవారికూడ అందులో సంప్రతించి వేరే కార్యక్రమం ఏర్పరచవలెను."

జర్మనీపట్ల క్రైస్తవుల కర్తవ్యం

మనాడు ధర్మోపదేశాలు

యార్కు, అక్టోబరు 12: యార్కు ఆర్చిబిషప్ డాక్టరు గాబ్రెట్టుగారు నేడు యార్కు కాన్వొకేషనులో ప్రసంగిస్తూ ఇలా చెప్పారు: "జర్మనీ విషయంలో క్రైస్తవుల వైఖరి ముమ్మార్తు లుదాచరలసివున్నది. దారుణమైన దురంతాలకు కారకులు ఋజువైన నేరస్థులను యథోచితంగా శిక్షించడం మొదటిది. మళ్లీ ఇంకొకసారి ప్రపంచాన్నంతా యుద్ధోపద్రవంలోకి దించకుండా సాధ్యమైనంత ప్రయత్నమూ చేస్తానని వాగ్దానం తీసుకోవడం రెండవది. ఆయుధ ధారణ విషయంలో మళ్లీ దాన్ని నమ్మకుండా వుండడం మూడవది."

లండన్, అక్టోబరు 12: మిత్రబాంబు విమానాలు బ్రహ్మాండమైన బలగంతో జపానుతీరానికి దూరంగానున్న ఫార్మోసాద్వీపై దాడిచేసినట్లు జపాను రేడియో ప్రకటించింది.

ఇండియా బొగ్గుగనులలో గర్భిణిస్త్రీలు పనిచేస్తున్నారా?

తనకు తెలియదని అమెరి ప్రత్యుత్తరం

లండన్, అక్టోబరు 12: బొగ్గుగనులలో స్త్రీలను నియమించకూడదనే నియమాన్ని తొలగించిన ఆరునెలలకు, ఇండియాప్రభుత్వం పరిస్థితి సమగ్రంగా పరిశీలించిందా? ఎమెరీ కామన్సుసభలో ప్రశ్నోత్తర సమయంలో ప్రకటించాడు.

ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ఇండియాలో బొగ్గు ఉత్పత్తి అవసరాలకు ఏమాత్రం సంపోయేటట్లుగా లేదనీ, గనులలో స్త్రీ కార్మికుల నియామకం కూడదనే నియమాన్ని ఇండియా ప్రభుత్వం తక్షణమే ఆచరణలో పెట్టలేకపోతున్నదనే, ఐతే ఈ విషయమై అతిత్వరలోనే ప్రభుత్వం పునరాలోచన జరుపుతుందనీ ఎమెరీ తెలియజేశాడు.

అంతర్జాతీయ కార్మిక ప్రణాళిక ననుసరించి, స్త్రీకార్మికుల నియామకాన్ని నిలిపేటట్లు చూస్తారా అని కార్మిక సభ్యుడు హైండ్ వేసిన ప్రశ్నకు సమాధానంగా ఎమెరీపై విషయాన్ని తెలియజేశాడు.

కోవ్ (కార్మిక): బొగ్గుగనులలో పని చేయడానికి స్త్రీలను మినహాయిస్తే, తగినంత మంది పురుషులు దొరకడం లేదనేనా ఎమెరీవాదన?

ఎమెరీ: పురుషులనే తీసుకుందామని ఇండియా ప్రభుత్వం విశ్వప్రయత్నం చేసింది.

కోవ్: తగినంతమంది పురుష కార్మికులు దొరకడంలేదా?

డాక్టర్ ఎడిత్ సమ్మర్‌స్కిల్: సంవత్సరంక్రితం వేసిన ప్రశ్నకే తిరిగి వేస్తున్నాము. గర్భిణిస్త్రీలు గనులలో పని చేయకూడదనే నిర్బంధమైనా వున్నదా?

ఎమెరీ: గనులలో స్త్రీలు ఒక రకమైన పనిని ఆరడుగుల ఎత్తుగల మంచెలపై చేస్తుంటారు.

ఎడిత్ సమ్మర్‌స్కిల్: గర్భిణిస్త్రీలు గనులలో పనిచేయరాదనే నిషేధంవున్నదా? లేదా? సమాధానం చెప్పండి.

ఎమెరీ: నిషేధం వున్నదను కుంటాను. వినప్పటికీ ఈ అంశాన్నిగురించి స్పష్టంగ తెలుసుకుంటాను.

సమ్మర్‌స్కిల్: ఇది అతి ఘోరం! అవమానకరం!

జార్జి గ్రిఫిత్స్: సిగ్గుచేటు!

క్యాంప్ బెల్ స్టీఫెన్ (స్వతంత్ర కార్మికపక్షం): ఇండియాలో అనుసరిస్తున్న పద్ధతినే ఇక్కడ మనదేశాలలో కూడా అనుసరించి స్త్రీలను గనులపనిలో నియమిస్తారేమో చెబుతారా?

ఎమెరీ: అట్టి అలవాటు ఎందుకు జరుగుతుంది. గర్భిణిస్త్రీలు గనులలో పనిచేస్తున్నారో లేదో నాకు స్పష్టంగా తెలియదని ఇదివరకే చెప్పానుకదా.

సోరెన్సన్ (కార్మిక): వేతనాలు ఎక్కువజేసి పురుషులను గనుల పనిలోకి ఆకర్షించడానికి ఏదైనా యత్నం జరిగిందా? స్త్రీలు పనిచేసినందువల్ల ఎంత బొగ్గు అదనంగా ఉత్పత్తి అయింది?

ఎమెరీ: భారతదేశంలోని ఇతర ప్రాంతాలనుంచి పురుష కార్మికులను తగినంత మందిని రప్పించడానికి విశ్వప్రయత్నం జరుగుతున్నది. గత పదవత్సరకాలంలో బొగ్గు ఉత్పత్తి నూటికి $4\frac{1}{2}$ వంతులు తగ్గిపోయిందని తెలుస్తున్నది.

సోరెన్సన్: అంటే, పురుషులకంటే స్త్రీలు తక్కువబొగ్గును ఉత్పత్తి జేశారన్నమాట.

"అవకతవక సెన్సార్‌షిప్"

కామన్సులో ప్రశ్నలు

లండన్, అక్టోబరు 12: బ్రిటనునుంచి భారతదేశ పత్రికలకు పోయే కేబుల్ వార్తలపై ప్రభుత్వం అమలుజరుపుతున్న సెన్సార్ నిబంధనల విషయమై నేటి కామన్సుసభ ప్రశ్నోత్తర సమయంలో ప్రస్తావనవచ్చింది.

బొంబాయిలోని "ఫ్రీ ప్రెస్ జర్నల్" కు, ఇతర పత్రికలకు బ్రిటనునుంచి పంపే కేబుల్ వార్తలలో కొన్ని భాగాలను ప్రభుత్వం తొలగించి కత్తిరించడం జరుగుతున్నదని ఎమెరీకి తెలుసునా అని కార్మిక సభ్యుడు సోరెన్సన్ ప్రశ్నించాడు. ఏయే భాగాలను తీసివేశారో అయా పత్రికాధిపతులకు తెలుసుకోడానికైనా వీలుండడం లేదనీ, సెన్సార్‌షిప్ విషయంలో సత్యమైన, సబబైన పద్ధతిని అవలంబించడం మంచిదనీ కూడా సోరెన్సన్ అన్నాడు.

ఎమెరీ: తమదేశాలలో కివచ్చే ప్రతివార్తను పరిశీలించే అధికారాన్ని ఇండియా ప్రభుత్వం సృష్టించుకొన్నది. కేవలం మిలిటరీ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ సెన్సార్ నిబంధనలను జరపడంలేదు. వార్తలలో కొన్ని భాగాలను తీసివేయడమనేది బహు తరుచుగా గాని జరుగడం లేదని నా నమ్మకం. ఏవైనా ప్రధాన అంశాలను తొలగించినట్లయితే అందుకు కారణాన్ని ఇండియాప్రభుత్వం నాకు తంతివార్త ద్వారా తెలియజేస్తుంటుంది. ఆ విధంగా తొలగించిన భాగాలను ఆయా విలేఖరులకు తెలియజేస్తున్నాము కూడా. అని మాసుకుని జాగ్రతగావుంటారన్నదే అలా పంపడంలోని ఉద్దేశం.

సోరెన్సన్: ఏయే భాగాలను ప్రభుత్వం తీసివేసింది భారతదేశంలోని సంపాదకులకు తెలియదుకదా. కత్తిరింపులవల్ల వార్త ఒక్కొక్కప్పుడు అర్థం చేసుకోడానికి వీల్లేని వికృతరూపాన్ని పొందుతుంది. ఈ పద్ధతిని నిలిపివేయడానికి వీల్లేదా?

ఎమెరీ: తిరిగి అదే తప్పుచేయకుండా విలేఖరులకు మాత్రం ఏ భాగములు తీసివేసిందీ తెలియజేస్తున్నాము.

సోరెన్సన్: ఎడిటర్లకుకూడా తెలియజేయకూడదా?

ఎమెరీ: అల్లా చేసినట్లయితే, ఏది అచ్చువడకూడదని మనం అనుకుంటామో సరిగా అదే విషయాన్ని వారు అచ్చువేయడానికి వీలవుతుంది.

పసిఫిక్ యుద్ధం: రష్యా సహాయం

మాస్కో సంభాషణలలో చర్చకు వచ్చును

సైబీరియా విమానాశ్రయాలు అమెరికాకు ఇవ్వబడునా?

లండన్, అక్టోబరు 10 జపానును ఓడించడానికి పసిఫిక్ మహాసముద్రంలో జరుగు యుద్ధం విషయంలో స్టాలిన్ ఏమిచేయదలచుకున్నాడో తెలుసుకోవలెనని చర్చిల్‌గారున్నూ ఈడెన్‌గారున్నూ ఏమైనా ప్రయత్నం చేస్తారా లేదాయని అమెరికాలోని వాషింగుటన్ నగరమందు వ్యవహారవేత్తలు చర్చిస్తున్నట్లుగా న్యూస్ క్రానికల్ పత్రికకు వాషింగ్టన్ విలేఖరి వ్రాస్తున్నారు.

అమెరికాలో క్విబెక్ నగరమందు ప్రెసిడెంటు రూజవెల్టుగారితో కలుసుకొని మాట్లాడినపుడు చర్చిల్‌గారు యీ విషయమే సాంగోపాంగంగా చర్చించి ఉంటారు. అందుకు సందేహమే లేదు. జపానుతో చేయవలసిన యుద్ధంలో రష్యా ఏ ధోరణి అవలంబిస్తుందో ఆ దువల్ల ఎటువంటి చిక్కులు రేయే సందర్భాలో కలుగుతాయో ఆ ధర్మసమస్యలన్నీ పరిష్కరించుకోవాలంటే రష్యాకు జర్మనీ రష్యాప్రభుత్వంతోనే మాట్లాడాలి.

వాషింగ్టన్‌లోని హైమ్సు హెరాల్డు అనేపత్రికమామూలుగా రష్యులనుగూర్చి అభిమానంగానే వ్రాస్తూవుంటుంది. ఈ పత్రిక ఒక ముఖ్యమైన విషయం యిటీవల ప్రకటించింది జపానుకు సమీపంగా ఉన్నటువంటి రష్యాతాబూసు సైబీరియా కోస్తామీద కొన్ని విమానాశ్రయములను స్థావరములను అమెరికావారు ఏర్పరచుకోవలసి యుంటుందా పెద్దహోదాగల ఒక అమెరికను అధికారితో స్టాలిన్ తన ముఖతః అన్నాడని చాలా సమ్మకమైన ప్రముఖులద్వారా యీ వార్త తెలిసింది.

ఈ విషయమే మరికొంత ప్రస్తావిస్తూ ఆ పత్రిక యిలా వ్రాసింది: స్టాలిన్ యీ విధంగా సైబీరియాకోస్తామీద స్థావరములను యిస్తానని వాగ్దానం చేయడం చూస్తే జపాన్‌మీద యుద్ధం ప్రకటించవలెననే ఉద్దేశంకూడా అందులో యిమిడి ఉన్నదో లేదో స్పష్టంగా తెలియడం లేదు. ఇంతవరకు రష్యాలో జాలీలు సర్వనాశనచేసిన ప్రాంతాలను పునర్నిర్మాణం చేసుకోవలసియున్నది. ఈ పనిలో రష్యా [illegible] నుతో యుద్ధం రష్యా పెట్టుకోదు అరువు కవులు పద్ధతిమీద రష్యాకు అమెరికా చాలా సప్లయిలు చేసింది. అందుకు ప్రతిఫలంగా రష్యాకూడా సైబీరియాకోస్తాలో కొన్ని స్థావరములను అరువుకవులుగానే యివ్వవచ్చు.

మాస్కోకు పోలీసుప్రధాని రాక

మాస్కో, అక్టోబరు 12: పోలీసుప్రధాని యు. వి. కోలాజిక్‌గారు మాస్కో అరుదెంచారు. వారితో కూడా విదేశాంగ మంత్రి ఈడెనుగారితో సంప్రదింపులు ప్రారంభించిరి. పోలీసుప్రధాని లూబ్లిన్ పోలీసు జాతీయ కమిటి నాయకులతో కలుసుకొని సంభాషించుటకు పూర్వం బ్రిటిషు రష్యన్ నాయకులు పలువురితో మాట్లాడుతారని తెలుస్తున్నది.

(రాయిటరు)

జర్మనులను జయిస్తే-

వాళ్లతో "భాయి భాయి" అనము

అయిసెన్ హోవరు సేనాని ప్రకటన

పారిసు, అక్టోబరు 12: నేడు యుద్ధరేఖలతో మాట్లాడుతూ, అయిసెన్ హోవరు యీ క్రింది విషయాలు ప్రకటించుకోవచ్చునని అనుమతించి చెప్పాడు.

ముందున్నపని చాలా గడ్డుపని. కాని మనదే విజయమగుట నిశ్చయం. జర్మనులతో "భాయి! భాయి!" అనడం మాత్రం ఎన్నటికీ లేదు. మనము వాళ్లను జయించిన రణరూపులమై వాళ్లదేశంలో ప్రవేశిస్తాము. మన ప్రభుత్వపద్ధతులు ఏ నాగరిక [illegible] వంటి నాగరిక ధర్మములతోనే వారితో వ్యవహరిస్తాము. వాళ్లతో అధికార వ్యవహారరీత్యా ఎంతవరకు సంబంధం కలియుండవలెనో అంతమేరకే సంబంధంకలిగి ప్రవర్తిస్తాము. జర్మను ప్రజలు జర్మనుప్రభుత్వ నిర్బంధం వల్లనే యుద్ధంచేస్తున్నారు. మెడమీద కత్తిపెట్టి ప్రజలచేత పనిచేయిస్తున్నారు. లేకపోయినట్లయితే, యీ యుద్ధం తమ స్వజాతీయ రక్షణార్థంగా పోరాడునట్టి జర్మను లింతమంది ఇంకా మిగిలియుండేవారు కారు. చాలా భారీప్రమాణంగా మళ్లీ రెండోసారి దండయాత్రసాగించి విజృంభించడానికి కొంచెం ఆగాలి. రహదారీలన్నీ బాగుచేసుకోవాలి. యుద్ధసామగ్రులు సప్లయికావాలి ఇదంతా చాలా బ్రహ్మాండమైనపని అయినప్పటికీ, ఇప్పుడుకూడా ఏయుద్ధరంగంలోను ఏమిత్రసేనానియున్నూ జర్మనులకు ఊపిరి సలుపనిచ్చుటలేదు.

ఇంకా ముందున్నయుద్ధం చాలా కఠినమైనది. మనము చెయ్యకలసిన దొక్కటే పని. నడుముకట్టుకొని, రొమ్ముగిరిచి, విజయలక్ష్మిని చేబట్టేవరకు సవరసాగించాలి. అదే మనకర్తవ్యం. జర్మనీని ఓడించేవరకు మిత్రరాజ్యాలవారు దండయాత్రలు సాగిస్తూనే ఉంటారు. ఈ యుద్ధం బహుశః యెప్పటికి సమాప్తమౌతుందనే విషయంలో సేనిప్పుడు అంచనా వేసి చెప్పనలదుకోలేదు.

జర్మను సైనికుల పట్టుదల

జర్మనుల అగ్రగణ్య సైనికులను జపాను సైనికులతో పోల్చిచూస్తే, వాళ్లెంత పట్టుదలతో పోరాడుతారో నీళ్లుకూడా అంత పట్టుదలగానే పోరాడుతారు. కాని, అసహాయ స్థితిపడ్డినప్పుడు జపాను సైనికులు ఆత్మహత్యలు చేసుకుంటారు. జర్మను సైనికులు శరణువేడి లొంగిపోతారు. జపాను సైనికులు అత్యధికంగా యుద్ధఖైదీలుగా మనకు పట్టుపడలేదు.

బాల్టిక్ రంగంలో నాజీల తిరుగుదాడులు

మెమెల్ ప్రాంతాన బ్రహ్మాండ టాంకు యుద్ధం

లండన్, అక్టోబరు 12: మాస్కోలోని రాయిటరు విలేఖరి గురువారం నాడు యిలా సమాచారం పంపెను.

బాల్టిక్ రంగంలో అన్ని ప్రాంతాలందు ముఖ్యంగా మెమెల్ రేవు ఆగ్నేయమున జర్మనులు తిరుగుదాడులు సాగిస్తున్నారు

జర్మను వార్తాసంఘ సైనికవిలేఖరి హోమర్‌గారు యిలా దెలిపారు. మెమెల్ ప్రాంతాన ఒక బ్రహ్మాండమైన టాంకు యుద్ధం ప్రారంభమయ్యెను. రష్యనులు రెండు టాంకుదళాలు, 200 టాంకులు యీ పోరాటంలోకి ఉరికించారు. మెమెల్ పైదాడి అన్నివైపులనుండి జరిగెను. మెట్టసేనల ముట్టడులలో శత్రువులను కూడా సోవియటులు అతి శీఘ్రంగా వాడుచున్నారు.

శత్రుసేనల తరిమివేత

తమేనియా సరిహద్దుకు బుడాపెస్టుకు మధ్యగల ప్రదేశాన్ని సగంకంటె ఎక్కువ భాగమును సోవియటులు బలాలు యిటివరకే దాటాయనియు, బుడాపెస్టుకు కడపటి సైపర్గిక రక్షణశ్రేణిగానుండే టిసానది పశ్చిమతీరమునుండి జర్మనులను హంగరీ సేనలను సోవియట్లు తరిమివేస్తున్నారనియు రాయిటరు విలేఖరి చెబుతున్నాడు.

ఓరియంట్ రైల్వేమార్గంలో డెబ్రెజెన్ అను హంగేరియన్ పట్టణంలోకి రష్యనులు ప్రవేశించారని మాస్కో రేడియో వెల్లడించెను.

ఓరాంచేమూ రేవుతనం

రెండు యూక్రేనియన్ రంగపు సోవియటు బలాలు అత్యంతసాహసముతో పోరాడి శత్రు రక్షణశ్రేణిలో ముఖ్యకీలక స్థానమును ఓరాంచేమూరే అను పట్టణమును వశపరుచుకొన్నవి.

కెచ్ స్కా-మెట్ వరకు తోసుకొని రాగల్గిన సోవియటు బలాలతో టిసాపశ్చిమ తీరాన భీకరపోరాటం సాగుతోందనియు, రష్యనుల జర్మన్ హంగేరియన్ సేనలు వెనుకకు నెట్టెవనియు జర్మన్ ప్రకటన దెలుపుతున్నది.

తూర్పుప్రష్యా రక్షణకై అదనపు జర్మన్ బలాలు

తూర్పు ప్రష్యా రక్షణకై హిట్లరు అదనపు సేనలను పంపుతూ తన సైనికులు కడపటి మనుష్యునివరకు పోరాడాలని ఆజ్ఞాపించియున్నాడు. మెమెల్ ప్రాంతానికి ప్రత్యేక సైనికదళాలు పంపబడుచున్నవి. తూర్పుప్రష్యాసరిహద్దులో యిప్పటిస్థితి రండయాత్రకు అనుకూలంగా ఉంది. రష్యనులు యిచ్చోట అత్యధికముగా సేనలను చేర్చియున్నారు.

బెల్‌గ్రేడ్ చుట్టుముట్టబడెను

యుగోస్లావియా ముఖ్యపట్టణమగు బెల్‌గ్రేడు రష్యన్ సేనలు యుగోస్లావియా దేశభక్తసేనలచే చుట్టు ముట్టబడినదని టిటో సేనాని ప్రకటన దెలుపుతోంది.

(రాయిటరు.)

గాంధి-జిన్నా సంభాషణలు మరల జరిగే అవకాశం వుందా?

కామన్సులో ప్రశ్న: అమెరి సమాధానం

లండన్, అక్టోబరు 12: గాంధి-జిన్నా సంభాషణలు భగ్నం కావడాన్నిగురించి ఏదైనా వర్తమానం వచ్చిందా? సంభాషణలు తిరిగి ప్రారంభమయే అవకాశం వున్నదా అని కామన్సుసభలో కన్సర్వేటివ్ సభ్యుడు మేజర్ సర్ ఎడ్వర్డ్ గార్డన్ ప్రశ్నించగా ఇండియామంత్రి ఎమెరీ ఇదివరలో చెప్పిన విషయాలు తప్ప కొత్త సమాచారమేమీ లేదని సమాధానం చెప్పాడు.

కృష్చెన్ బాబునుండి నేర్చుకోండి...

అతని సలహా అమోఘమయినది!

కృష్చెన్ బాబు అవకాశాలను పోగొట్టుకొనడు. కృష్చెన్ నిత్యమోతాదు తీసుకుంటున్న లక్షలకొలది ప్రజలనూ అదే అడుగుతారు. వాళ్లు నెగ్గుతారు. అందరికీ హితంగా వుంటారు. ఉత్సాహం, పస్తకవాళ్లలో తాండవమాడుతుంటవి. ఎందువల్లనంటే, కృష్చెన్ మూలకంగా వారు మంచి ఆరోగ్యం పొందుతారు. మలబద్ధకం, కీళ్లవాతం, అలసట, తలనొప్పులకు కారణభూతమైన కల్మషమును శరీరంనుండి కృష్చెన్ తొలగిస్తుంది. కృష్చెన్ మూత్రపిండాలను సక్రమంగావుంచి కాలేయాన్ని పనిచేస్తుంది. ఈ విధంగా శరీరమంతా పోయి శరీరంలో మంచి జరుగుతాయి. యీప్రయోజనాలు కృష్చెన్ వల్ల ఆరోగ్యం పొందుటం చాలా సులభం. నేడు నుండే ఆరంభించండి. అది అందరు మిత్రులు, బంధువులు, పొరుగువారు, పాలలోనూ కారుకుతుంది

KRUSCHEN

ఆ కృష్చెన్ తత్వం అలవరచుకోండి.

యువకులారా! మీ కుటుంబ సభ్యులారా! మీ కుటుంబ సభ్యులారా!

వ్యాకరి మధురరోడు తిరుచినాపల్లి

కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి

తంత్రి వాద్య పరికరములు

ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి

అన్నివుళ్లలో పరాబువ్యాపారులవద్ద దొరకును.

నమ్మకమైన సరిలాట్టు

సూరి శ్రీరాములు చెట్టి

కె.ఎస్. కృష్ణమూర్తి చెట్టి

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

హోమోపతి పరీక్షలు
మా కాలేజీలో మనుష్య జంతువైద్యములు, నేర్పబడును. ప్రైవేటుగా నుదివి పరీక్షకు కట్టవచ్చును. పూర్తి వివరములకు 4 అణాలు లేపాలువీటి పంపుడు.
హోమోపతి మెడికల్ కాలేజి,
కింతాడకోటపాడు పోస్టు,
చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.

స్టీమర్ మార్కు
తేయాకు
కాఫీ
రుచియందును వాసనయందును శ్రేష్టమయినది.
అన్ని చోట్ల దొరకును.
INDIAN TEA & COFFEE CO.,
52, BUNDER STREET,
MADRAS. G. P. S.

కార్నిక్స్ ఏగ్ మిక్శ్చర్
మలేరియా, యిన్ఫ్లూయంజా యితర జ్వరములకు దివ్యమైన చికిత్స.
ఇండో-బాం.
సమస్తమైన బాధలకు, నొప్పులకు వెంటనే గుణమిచ్చును.
కార్నిక్ బాలామృత్
బిడ్డలకు మంచి టానిక్. కొద్దిరోజులో ఆరోగ్యం పెంపొందించును.
ఖరీదు రు 1/- డజన్ రు 8/-
KARNIK BROS, BOMBAY 4.

నీట్లు షేకులు స్లీజు కార్డు గ్రోసు రు. 48/-
సుపీరియర్ అట్టకార్డు రు84
వివరములకు:
Dnyan Sagar Litho Press, Bombay 4.

కర్పూరారిష్ట
అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0
కస్తూరి-కల్ప-రసాయనం
కస్తూరికలిసిన ఔషధం.
టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.
KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.
లోకల్ స్టాకిస్టులు:
రవి అండ్ కో, బందర్ వీధి, మద్రాసు.

IT WORKS LIKE A MAGIC WAND ON THE SKIN IF USED REGULARLY AFTER BATH AND BEFORE GOING OUT FOR A WALK. MAKES THE SKIN SOFT AND DELICATE. & IS SWEETY FRAGRANT IT IS VERY POPULAR AMONGST MODERN LADIES & THEIR CHILDREN TRY ONCE AND BE CONVINCED OF IT'S MAGIC EFFECTS.
AVAILABLE AT EVERY BIG STORE OR CHEMIST.
Mfd by:
THE NATIONAL TRADING CO.
MANGALDAS RD BOMBAY, 2. TELE 33868
ఆంధ్ర, దక్షిణదేశాలకు ఏజంటు:
కే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.

కావలెను
దిగువ తెలుపబడిన వూళ్ళకు మా దిన, వార, భారతి పత్రికలను వారి స్వంతబాధ్యతతో అమ్ముటకై న్యూస్ వెండర్లు కావలయును.
దర్శి కనిగిరి
పొదిలి కందుకూరు
వివరములకు:—
మేనేజరు.
ఆంధ్రపత్రిక కార్యాలయము,
పోస్టు బాక్సు 22, మదరాసు

గంటల పంచాంగం

తారణ సం॥ ఆశ్వయుజ బ॥ త్రయో॥ 1944 సం॥ అక్టోబరు 14 శనివారం
శ॥ త్ర తె 6 26 పుబ్ల 3 46 వర్జ్యం రా 11-42 మొ 1-28 వు.
బ॥ చతుర్దశి అక్టోబరు 15 ఆదివారం
ఆ॥ చతర్దశి పూర్తి ఉత్త సా 6 22 వర్జ్యం సా 3.41 మొ 5 27 వు.

తారణ సం॥ ఆశ్వయుజ బ॥ త్రయో॥
శనివారము

ఎవరి ఉద్ధరణకు?

దేశదేశాలమధ్య జనించే వివాదాలను పరిష్కరించటానికిన్నీ, ప్రపంచశాంతి, భద్రతలను సంరక్షించేందుకున్నూ గత ఐరోపాసంగ్రామానంతరం నెలకొల్పబడిన నానాజాతిసమితి తన ముఖ్యోద్దేశాలను నిర్వర్తించలేకపోయిన విషయం జగత్ప్రసిద్ధం. ప్రపంచంలోని కొన్ని ప్రధాన రాజ్యాలు జాతిసమితిలో చేరకపైదోలగి వుండటమూ, తాము కావించిన నిర్ణయాలను అమలు జరిపే సమర్థతగానీ, తాహతుగానీ సమితి సభ్యులకు లోపించటమూ, జాతిసమితియొక్క వైఫల్యానికి ముఖ్యకారణాలు. డంబర్టన్ ఓక్సు సమావేశంలో కొత్తగా ఇప్పుడామోదించబడిన అంతర్జాతీయ భద్రతా సంరక్షణ విధానంద్వారా, వెనుక జాతిసమితి నాశ్రయించిన దోషాలను చక్కబెట్టటానికి ప్రయత్నం జరిగింది. జాతిసమితిదోషనిర్ణయం మాత్రం చేసి వూరుకుండే దేగాని అక్రమాన్ని నారించటానికి గాని, అపరాధిని శిక్షించి, బాధిత ప్రజకు న్యాయం కలగజేయటానికిగాని చాలివుండేది కాదు. నూతన విధానం ప్రకారం అమెరికా, బ్రిటను, రష్యా, చైనా మొదలైన పెద్ద రాజ్యాలతో ప్రస్తుతం నెక్యూరిటి కౌన్సిలొకటి స్థాపించబడుతుంది. నయానగాని, భయానగాని, అవసరమైతే బలప్రయోగం ద్వారాగాని అక్రమచర్యలను వారించేటందుకు ఈ 'కౌన్సిలు' శక్తి కలిగివుంటుంది. మిత్రరాజ్యాలలో బలాఢ్యమైన ప్రధాన దేశాలన్నీ ఈ కౌన్సిలులో సభ్యులుగా చేరివుండటమూ, తక్కువ మంది సభ్యులతో ఎక్కువ త్వరగా వ్యవహారాలు పరిష్కారం కాదగిన సౌలభ్యం కలిగివుండటమూ ఈ కొత్త విధానంలో పేర్కొనదగ్గ గుణాలు.

కాని, అంతటితో గుణవర్ణన ఆగిపోతుంది. ఈ గుణాలను కప్పివేయ జాలిన దోషాలు అనేకం ఈ కొత్తసంస్థను ఆక్రమించుకొనివున్నవి. ఈ నూతన మిత్రరాజ్య సంస్థలో చేరిన సభ్యరాజ్యాలు నామమాత్రాధికారం కలిగివుంటవే గాని, నిజమైన అధికారం యావత్తూ పైన సూచించిన నాలుగు పెద్దరాజ్యాల చేతుల్లోనే వుండి తీరుతుంది. నాలుగింటిలోనూ చైనా తీసికట్టు గనక మొదటి మూడు రాజ్యాలే (అమెరికా, బ్రిటను, రష్యాలు) యావదధికారాన్ని చలాయిస్తవని చెప్పటం అతిశయోక్తికాదు. అందుచేతనే, అమెరికాలోని విదేశాంగ విధాన సంఘం వారు డంబర్టన్ ఓక్సు విధానాన్ని 'నాలుగు పెద్దరాజ్యాల నియంతృత్వ మసీ, శాంతి సంరక్షణ అనే మిషతో ఈ నాలుగు పెద్ద రాజ్యాల వారు న్నూ తమకంటె దుర్బల రాజ్యాలమీద యథేచ్ఛగా తమ యిష్టానిష్టాలను అమలు జరపవచ్చు'నని వ్యాఖ్యానం చేశారు. అధికారం యావత్తూ ఈ నాలుగు రాజ్యాల హస్తగతమై వుండి, న్యాయనిర్ణాయకులు ఇంచుమించు ఈ నల్గురుగానే ఏర్పడటంచేత ప్రపంచంలోని తదితర దేశాలకు వీరి నిష్పక్షపాత ప్రవర్తనలో విశ్వాసం వుండటం దుర్లభం. ప్రపంచంలో ఎక్కువ భూభాగానికి ఈ నాలుగు రాజ్యాలవారే అధిపతులు. ప్రపంచంలో వుండే ధన, ధాన్యాది ఐశ్వర్యం విశేష భాగం వీరి చేతుల్లోనే వున్నది. కోట్లకొలది పరాధీన ప్రజలు వీరిలో ఒకరిద్దరి పరిపాలనకిందనే అటమటిస్తున్నారు. అందుచేత ప్రపంచప్రజానీకాన్ని పీడించే విషమ సమస్యలు అనేకం ఈ నాలుగు రాజ్యాలకు సంబంధించినవే వుదయించటానికి వీలున్నది. అలాంటి సమస్యలను పరిష్కరించటంలో తక్కిన రాజ్యాలకే మాత్రం హక్కులేకుండా, ఇతరులను దండించేందుకుమాత్రం ఈ పెద్దలు నలుగురికీ అధికారం వుండటం విపరీతంకాదా?

సభ్యరాజ్యాలకు సంబంధించిన 'గృహసమస్యల' విషయంలో ఈ సమితి జోక్యం కలగజేసుకొనరాదనిమరొక నిబంధన ఇందులోవున్నది. 'గృహసమస్యలన్న'మాటకు బ్రిటిషువారిదివరకు చెప్పిన అర్థం భారతీయులకు అపరిచితంకాదు. కేవలం బ్రిటిషు దేశానికి సంబంధించిన సమస్యలే గాక, బ్రిటిషు సామ్రాజ్యంలో వుండే పరాధీన రాజ్యవ్యవహారాలు యావత్తూ తమ 'గృహసమస్యలు' గానే బ్రిటిషువారు పరిగణించటానికి వీలున్నది. కాబట్టి, అసంఖ్యాకమైన పరాధీన ప్రజకు ఈ సమితిద్వారా న్యాయం జరిగే ఆశ మొదటనేలడుగంటింది. ఇక ఎవ్వరి నుద్ధరించేందుకు ఈ నూతన జాతిసమితి? వెనుకటి జాతిసమితికంటె ఎక్కువశక్తివంతమైన హేతువుచేత, చిన్న దేశాలవారికీ, పరాధీన ప్రజలకూ ఈ కొత్తసంస్థవల్ల ఎక్కువకీడు మూడటానికి సైతం అవకాశం లేకపోలేదు.

హాలెండులో భయానక స్థితి

లండన్, అక్టోబరు 11: హాలెండు పరిస్థితి అతి క్లిష్టంగా పరిణమిస్తున్నదని మిత్రప్రచారక శాఖ ప్రకటన తెలియజేస్తున్నది. ప్రస్తుత పరిస్థితి లండన్‌లోని డచ్చి ప్రభుత్వం ఇదివరలో చేసిన ప్రకటనను ధృవపరుస్తున్నది. నిల్వవున్న ఆహార పదార్థాల నన్నిటినీ జర్మనులు దోచుకపోతున్నారు. ఆమ్స్టర్‌డామ్‌లో ఆహార పదార్థాలు ఇక సరిగా వారంరోజులపాటు సరిపోతవి. దేశ పశ్చిమభాగంలో ఆహార ధాన్యాల సరఫరాను ఎక్కడివాటిని అక్కడ జర్మనులు బలవంతపెట్టి తీసివేశారు. ఆహార పదార్థాల కొరతే గనుకుంటే, జర్మన్ ఘాతుక దర్పాల ఫీభత్సం కూడా దేశంలో విపరీతంగా పాకిపోతున్నది. ఎనిమిదిమంది "గ్రీన్ పోలీస్"వారి సభ్యులు ఆమ్స్టర్‌డామ్‌కు వచ్చి మకాం వేశారు.

అకెన్‌లో అమెరికన్ సేనల ప్రవేశం

తమ ఊళ్లపై తామే బాంబులు వేసుకోడం

లండను, అక్టోబరు 12: అమెరికను గస్తీ సేనలు గతరాత్రి ఆకెను నగరం వీధులలోనికి ప్రవేశించాయని అమెరికను సైనిక కార్యాలయంవద్ద ఉండే గూఢచారులు ప్రత్యేకవిలేఖరికి తెలియజేస్తున్నారు.

ఆకెను నగరంలోని జర్మనులు లొంగిపోయి శరణు వేడుటకు నిరాకరించినందున ఆ నగరం మీద తమ బాంబులు విమానాలు వర్షించగం. నేపు ఏకధాటిగా ఆకెను నగరం అన్నేయభాగంమీద బాంబులు వేశాయి.

ఆకెను నగరమంతా భస్మమై పూర్తిగా పోతోందని అక్కడినుంచి యింతకుముందు వచ్చిన వార్తలు తెలియజేస్తున్నాయి.

ఆకెనునగరానికి వచ్చే ఒక ముఖ్యమైన రైలుమార్గం ఉంది దానిమీద మిత్రవిమానాలు తీవ్రంగా బాంబులు వేశాయి. ఆకెనునుంచి జర్మనీలోనికి పోయే రహదారిమీద 2 పట్టణాలు ఉన్నాయి. వానిమీదకూడా మిత్రవిమానాలు తీవ్రంగా బాంబులు వేశాయి. ఎర్ఫెనదిమీదుగా గ్రెవెన్‌బోయి వద్ద ఆ రైలువంతెన ఉంది. ఇది ఆకెనుకు 30 మైళ్లు యీశాన్యంగా ఉంది. పైదెప్పిన రెండు పట్టణాలు ఏనగా (1) ఆల్టెన్ హనను (2) లాంగ్వే - ఇవి ఆకెను 15 మైళ్లు 17 మైళ్లు దూరంలో తూర్పుగా ఉన్నాయి. అమెరికనుసేనల ఫిరంగులు ఆకెనునగర వెలుపలి ప్రాకారాలను తుక్కుతుక్కు చేస్తున్నాయి గతరాత్రి ఆకెనునగరంలోని తూర్పుభాగము నుండరి వీధులలోనికి అమెరికను గస్తీసేనలు ప్రవేశించాయి. నేడు మధ్యాహ్నం ఒక అమెరికను కాల్బలపటాలము మొదటిసారిగా ఆకెనునగరంలో ప్రవేశించింది. ఆ నగరప్రాంతంలో ఫ్యాక్టరీలు చాలా ఉన్నాయి. అక్కడ జర్మను ప్రతిఘటన విశేషంగాలేదు. అయినప్పటికీ ఆకెను తూర్పుగా ఒక జర్మను టాంకు దళం తీవ్రంగా పోరాడుతూనే ఉంది. ఆకెనుకు ఉత్తరంగా బార్డెనుబర్గునద్ద శత్రుసేనలు టాంకులతో ఘోర యుద్ధం చేస్తున్నాయి.

జర్మను ప్రకటన

జర్మనీలో అమెరికనుసేనల ఆక్రమణలోఉన్న అన్నిప్రదేశాలమీద గతరాత్రి జర్మనువిమానాలు బాంబులు వేశాయని జర్మను వార్తాసంఘం ప్రకటించింది. ఈ ప్రదేశాలు [illegible]నిక్కి చేరుటకు ఆగ్నేయంగా ఉన్నాయి. జర్మనువిమానాలు జర్మనీలోని ఊళ్లమీద నే బాంబులువేయడం ఇదే మొదటిసారియని కూడా జర్మను వార్తాసంఘం వెల్లడించింది.

రైను తీరంనుంచి జర్మను తిరోగమనం

మ్యూజునదివద్ద బ్రిటిష్ సేనల పురోగమనం

లండన్, అక్టోబరు 12: రైనునది దిగువ ప్రాంతంలో లెక్ అనే శాఖానది దక్షిణ తీరమందు 2 రోజులక్రిందట జర్మను సేనలు స్థావరమేర్పరచుకొన్నవి. ఆ ప్రదేశంనుంచి నేడు జర్మను సేన వెళ్లిపోతోంది. రెండూం ప్రాంతంలో ఈ జర్మనుతిరోగమనం సాగుతూఉంటే, మాంటుగామెరీగారి బ్రిటిషుసేన ముందడుగు వేసి ఆ నదితీరాన్ని (దక్షిణ తీరాన్ని) ఆక్రమిస్తోంది. అయినప్పటికీ, రైనునదికి వాక్‌నదికి మధ్య ఆక్కడక్కడ జర్మను సేనల ముఠాలు కొన్ని మిగిలి ఉన్నాయి అని యింకా పోరాడుతూనే ఉన్నాయి

పెట్టునది దక్షిణ తీరమున ఇది వరలో దిగిన మిత్ర సేనలకు సహాయపథంగా మరికొన్ని మిత్రసేనలు దిగినాయి.

మ్యూజునదికి పశ్చిమంగాఉన్న జర్మను సైనిక ముఖ్యమైనమీదకు దాడిసాగించుచున్న బ్రిటిషుసేనలు 2 వేల గజాల మేర విస్తరించి ఒకమైలు ముందుకు పోయింది. రెండు గంటలలో ఆ బ్రిటిషు సేన బీర్గ్లూం అనే గ్రామానికి చేరింది.

లియోపాల్డుకొల్వద్ద కెనడాసేనలు స్థిరంగా పాదుకొని ఉన్నాయి. జర్మను సేనల ఎదురుదాడులవల్ల చెక్కుచెదరనం లేదు.

ఎడ్రియాటిక్ రంగంలో 2 మైళ్ల పురోగమనం

బోలోనా 10 మైళ్లలో తీవ్ర పోరాటం

లండన్, అక్టోబరు 12: వాతావరణము ప్రతికూలంగానున్నప్పటికిని బ్రిటిషు భారతీయ సేనలు ఏడ్రియాటిక్ తీరాన 2 మైళ్లు పురోగమించెను పంచమసేన రంగంలో బోలోనావారు దక్షిణాన 10 మైళ్లమారుమరు తీవ్రపోరాటం సాగుచున్నది. ఇక్కడ జర్మనులు అతిపట్టుదలతో సరోధ మొనరుచున్నారు.

మిత్రవిమానాలు నిన్న వియన్నాలోని శత్రులక్ష్యములను బాంబుచేసినవి. రాయిటర్.

బర్మాప్రభుత్వస్థానంలో భారత ప్రతినిధి

జన్ముదాసు మెహతా నియామకము

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 12: బర్మాలోండి వచ్చివేసి, సిమ్లాలో కార్యస్థానం ఏర్పరుచుకొన్న బర్మా ప్రభుత్వముతో వ్యవహరించుటకు శ్రీ జన్ముదాసు మెహతాగారు భారతదేశ ప్రతినిధిగా నియమింపబడిరి. మెహతాగారి కార్యస్థానము గూడ సిమ్లాలోనే యుండును. వీరి కార్యదర్శి ఐ. సి. ఎస్. ఆఫీసరుగా నుండును. ఇటీవలివరకు ఆసేగారి కార్యదర్శిగా నుండిన విశ్వనాథన్‌గారు మెహతా కార్యదర్శిగా ఎంచుకొనబడి యుండిరి. కాని ఆయన స॥ రు॥ ములలో ఉద్యోగమునకై తిరిగి వచ్చుచున్నాడు. మెహతా కార్యదర్శిని నియమించు విషయము ఆలోచనలో నున్నది.

మెహతాగారి ఉద్యోగము ప్రస్తుతము యుద్ధ సంబంధమైన ఉద్యోగముగా ప్రకటింపబడినది. కనక ఆయనను కేంద్ర ఎసెంబ్లీసభ్యునిగా నండలేనిస్తారు. కార్మిక సంస్థలతో సంబంధము వుంచుకొనుటకు గూడ అంగీకరించెదరు. నవంబరు ఎసెంబ్లీ సభలో నొక విరామతీర్మానమును ప్రతిపాదించుటకు మెహతాగారు పాటుపడిచ్చి యుండిరి. కాని యిప్పుడు ప్రభుత్వోద్యోగిగా నియమింపబడుటచే, ఆయన విరామ తీర్మానమును ప్రతిపాదించునో, లేదో యింకను తెలియలేదు. ఆతని విరామ తీర్మానము అభిశంసన తీర్మానముగా నున్నది ఆయన ఈ తీర్మానమును ప్రతిపాదించినయెడల, తాను యే ప్రభుత్వముక్రింద ఉద్యోగిగా నియమింపబడెనో ఆ ప్రభుత్వమును అభిశంసింప నోరివచ్చదగును.

సింహళముతో లాయబారములు

ఇండియా ప్రభుత్వమువారితో ముఖ్య విషయములను చర్చించుటకు ఆణేగారు ఈమధ్యాంతమున ఢిల్లీ రానున్నారని యిదివరకే నేను తెలిపియుంటిని. ఇండియా - సింహళ ఒడంబడిక చేసికొనుటకై సింహళ ప్రభుత్వమువారు తమతో రాయబారములు ప్రారంభింప నిష్టపడుచున్నారా, లేదా యను విషయమును తెలిసికొనవలసినదని ఇండియా ప్రభుత్వమువారు ఆణేగారిని కోరియుండిరి. సోల్‌బరీ కమిషనుద్వారా తమ హక్కును స్థాపించుకొనుటకంటె, రాయబారముల ద్వారా ఉభయులకు అంగీకారమగు ఒడంబడిక చేసికొనుట ఇండియా ప్రభుత్వమునకు యెక్కువ యిష్టమని చెప్పుచున్నారు. సింహళ ప్రభుత్వమువారి నుండి యింకను సమాధానము రాలేదని తెలియుచున్నది. ఇది యిట్లుండ సోల్‌బరను కమిషనువారి యెదుట తామొసంగదగిన సాక్ష్యమును ఇండియా ప్రభుత్వమువారు తయారు చేయుచున్నారు.

అ. భా. బియ్యం కమిటీ

'బియ్యపు కమిటీబిల్లు' కేంద్ర ఎసెంబ్లీ నవంబరు సమావేశములో ప్రతిపాదింపబడును. అ. భా. బియ్యం సంఘము నొకదానినిస్థాపించ బిల్లు ఉద్దేశించుచున్నది ఈ సంఘమునుచేయు పరిశోధనలకును యితర పనులకును ద్రవ్యము లభించుటకుగాను బిల్లులలో చక్కజేయబడిన బియ్యముపై కొద్దిపన్ను విధించుటగూడ బిల్లుసంకల్పమై యున్నది.

ట్రంక్ టెలిఫోనుకూడా మాటల ప్రకారముచార్జీ

న్యూఢిల్లీ, అక్టోబరు 12: టెలిఫోనుకు కూడా తంతీల మోస్తరుగా మాటలలెక్కని చార్జీ చేయు ఏర్పాటును చేయ టెలిగ్రాఫు శాఖవారు మార్చుతూ ప్రభుత్వ ప్రకటన చేయబడెను. ఇండియా గవర్నమెంటు గెజెటులో ప్రకటన కాబడిన ప్రతి టెలిఫోను ఎక్చేంజిలోను ఈ ఏర్పాటు అమలులోనికి వచ్చును. ఈ పరుపాయమును పొందుటకు నెలకు రు 8/-లు కట్టవలెను. ఇదిగాక దానికి తోడు కాలీఫీసు నెలకు రు 14/-లు కట్టవలెను. సకాలములో డబ్బు చెల్లించినట్లయితే మొదటి దానిమీద 10% వంతులు, రెండవదానిమీద 12½ వంతులు తగ్గించెదరు (డిస్కౌంటు). ఈ చార్జీలు కాక మామూలు చార్జీలు యథాప్రకారంగానే ఉండును.

పశుసంపద

ఈమధ్య తయారుచేసిన లెక్కలప్రకారము ప్రస్తుతం దేశములో 7 కోట్లు ఎద్దులున్నాయని, వాటిలో ఒక్కొక్కదానితో 5 ఎకరముల పొలమును దున్నవచ్చునట ఆవులు 5 కోట్లు 20 లక్షలున్నాయి. ఇవి ప్రజలకు కావలసిన పాలసప్లయిలో మూడవవంతుమాత్రమే సప్లయి చేయగలుగుచున్నవి. ఇదిగాక మూడేళ్లకు తక్కువ వయస్సున్నవి 6 కోట్ల 30 లక్షలున్నవి. వాటిలో 4 కోట్ల 60 లక్షలు మూసలు.

ఎలుకల మీద ప్రచండదండయాత్ర

ప్రభుత్వం వారి బ్రహ్మాండసన్నాహాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 12: అసలు ప్రజలే ఆహారధాన్యాలు చాలీచాలకుండా అల్లాడుతూవుంటే, గోరుచుట్టుమీద రోకటిపోటుమాదిరి, దాయాదుల్లాగా దాపరించిన దొంగ మేతలకు దిగి దేశంలోని ధాన్యాన్ని దండుగకు పాడుచేస్తున్న ఎలుకల రావడిని అపడానికై ప్రభుత్వం వారు నడుముకట్టారు. ఈ దండయాత్ర జయప్రదంగా నడిపించడానికై ఆహారశాఖలోని ఇద్దరు ఉద్యోగులు నియుక్తులైనారు. క్షణశేషం లేకుండా చేయవలెనని దీక్షతో మూషికాలను నూలుముట్టుగా పట్టుపెట్టడానికి కార్యసాధక ప్రక్రియలను అన్వేషించుటలో వారిప్పుడు మునిగియున్నారు. ఏటా సుమారు పదిలక్షల టన్నుల ఆహారధాన్యాలను ఈ పాపిష్టి ఎలుకలు తమపొట్టను పెట్టుకొంటున్నవని ప్రభుత్వం వారు అంచనా కట్టారు. ఏతావతా, ధాన్యాన్ని నిలవచేసి అందరికీ సరిసమానంగా పంపకం చేయడానికై పథకాలు వేసుకొన్న భారత ప్రభుత్వంవారికి ఇది ఒక గడ్డుసమస్యగా అయి తూర్పున్నది. కొన్ని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ సమస్యకు తికమక పడిపోతున్నాయి. ఇందుకు బొంబాయి ప్రభుత్వమే ఉదాహరణం. ఆ దేశ ప్రభుత్వం ఒక కొత్త ప్రణాళికను తలపెట్టింది. సదరు ప్రణాళిక ప్రకారం వారు ఒక్కొక్క ఎలుకను చంపినందుకు ఒక్కొక్క అర్థణా చొప్పున బహుమానం ఇవ్వదలచినారు.

'ఆడికంటె ఇతడు అర్థమెచ్చు'

దేశంలోని ఎలుకల జనాభాసంఖ్యను కచ్చితంగా కనిపెట్టడానికి వల్లపడదు అయితే, ఒకటిమాత్రం తీర్మానమయింది ఒక్కొక్క ఎలుకలజంటా ఏడాదికి 800 చొప్పున పుత్ర పౌత్ర సంతతిని వృద్ధిచేసుందట ఏదేశంలోని ఎలుకల జనాభాను లెక్కవేసినా సామాన్యంగా అసంఖ్యాక మనుష్యుల జనాభాసంఖ్యకు ఈడు పోతుందట.

ఎలుకల రావడితో నష్టమవుతున్నదని అంచనాకట్టిన ఈ 10 లక్షల టన్నుల పరిమాణమూ, దేశంలోని ఆహార విషమస్థితిని అరికట్టడానికి ఏటా విదేశాలనుంచి దిగుమతి చేయవలసియుంటుందని ఆహారధాన్యాల సలహాకమిటీవారు నిర్ణయించినవి పరిమాణమూ సరిగ్గా సరిపోతున్నాయి.

కస్తూరిబాని నిధి

రూ. 1,09,39,000 వసూలైనది

బొంబాయి, అక్టోబరు 12: కస్తూరిబా గాంధి జాతీయ స్మారకనిధి కార్యదర్శి బొంబాయినుంచి యిట్లు ప్రకటించుచున్నారు: "నేటివరకు బొంబాయి, ప్రధాన కార్యాలయానికి చేరిన మొత్తము 109 లక్షల 39 వేలు. యికమీదట, రాష్ట్రాలనుంచి రవాణాలోనున్న మొత్తాలుగాని వాగ్దానముచేసిన మొత్తాలు గాని ప్రకటన మొత్తములలో చేర్చబడవు.

బొంబాయి పట్టణం 22 లక్షలు సమర్పించుకుని అగ్రతాంబూలం పుచ్చుకుంది. గుజరాతు దాదాపు రూ. 12 లక్షలు యిచ్చి ద్వితీయ తాంబూలం పుచ్చుకున్నది. సంయుక్తరాష్ట్రాలు రూ 10¾ లక్షలు, బంగాళాదేశం 10¾ లక్షలు సమర్పించుకుని మూడు నాలుగు తాంబూలాలు పుచ్చుకున్నవి. అటుపైన మద్రాసుపట్టణం, తమిళదేశం రూ. 8,86 000 లు, ఢిల్లీ 5 లక్షలు (యింతకు పూర్వమే మించింది). మహారాష్ట్రము రు 5 లక్షలు, బీహారు రూ. 4,41,000, సెంట్రల్ ప్రావిన్సు, బీరారు రూ 5 లక్షల పైగానూ, ఆంధ్రా రూ. 3,70,000, పంజాబు రూ. 3,36,000, సింధు రూ. 8 లక్షలకు కొంచెం తక్కువగానూ, కర్ణాటక, కూర్గు రూ. 2,02,000, అస్సాం రూ 10,7,000 మలబారు రూ. 52,000, ఒరిస్సా రూ. 39,000, అజ్మీరు - మెరారు రూ. 20,000 సమర్పించుకున్నవి. సంస్థానములనుంచి వచ్చినవిరాళాలు- కతియావార్, భవనగర్ రెండూ కలసి రూ. 2,56,000, మైసూరు, రూ 2,39,000, బరోడా రూ 1,52,000, రాజపుటానా 1 లక్షకు పైగానూ, గ్వాలియర్ రూ 71,000, హైదరాబాదు రూ 52,000, కొచ్చిన్, రూ 46,000, తిరువాన్కూరు రూ 21,000, భోపాల్, రూ 10,000, కొల్హాపూరు రూ. 7,000, విదేశాలనుంచి వచ్చింది. రూ 3 లక్షలు.

కస్తూరిబాస్మారకనిధికి యీదిగువ 8 మంది ట్రస్టీలుగ 2 తే సభలో యెన్నుకొనబడిరి:- అన్యోన్యులు సర్ పురుషోత్తమదాసు ఠాకూరు దాసు, కార్యదర్శి ఎ. వి. తక్కరు. గౌ॥ జి. వి. మవలంకరు, శ్రీ కృష్ణదాసు జాజు, శ్రీ దేవదాసు గాంధి, మినుముగుల శారదాబాయి, ఆశాదేవి ఆర్యనాయకం గార్లు సభ్యులు.

ఆంధ్రమహాసభ

ప్రచారకమిటితాత్కాలిక ప్రయాణక్రమము

ఆంధ్రమహాసభ ప్రధానకార్యదర్శి గారు హరిసర్వోత్తమరావుగారిట్లు వ్రాయుచున్నారు.

కడచిన 30 వ తేదిని మద్రాసునందు సమావేశమయి ఆంధ్రమహాసభ కార్యవర్గమువారు నియమించినప్రచారం కమిటీవారీ క్రిందిరీతిని ప్రయాణము సాగించునట్లు తాత్కాలికంగా నిర్ణయించుకొనియున్నది. నంద్యాలనుండి ప్రయాణ కార్యక్రమ మారంభమగును.

సెప్టెంబరు 15 నం నంద్యాల పాణ్యం, 16 నుంతకల్లు, 17 బళ్లారి, 18 ఆదవాని, 19 అనంతపురం, 20 ధర్మవరం, హిందుపురం, 21 ఎద్దనుట్ల ప్రొద్దుటూరు, 22 కాళహస్తి, 23 పుత్తూరు, కాట్పేడినగరం.

ఆంధ్రమహాసభ కార్యవర్గ స్థానం

మదరాసు, అక్టోబరు 12: ఆంధ్రమహాసభ ప్రధానకార్యదర్శి శ్రీ హరిసర్వోత్తమరావు ఇట్లు వ్రాయుచున్నారు. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు రాజీనామా యిచ్చిన సందర్భములో ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీ సంజీవయ్యగారు శ్రీ గొట్టుముక్కల వెంకన్న ఎం. ఎల్. ఏ గారిని ఆంధ్రమహాసభ కార్యవర్గమున సభ్యుడుగా నియమించినారు.

దీపావళికిదీపాలనియమాల సడలింపు

దీపావళిపండుగ 3 రోజులు దీపాలసంబంధల సడలించి దీపాలభిక్షపెట్టుకూ మద్రాసు ప్రభుత్వంవారు వుత్తరవు చేశారు. అనగా 15,16,17 తేదీలలో దీపాలయాతనిష్లు, కొటు విక్రయస్థలాలపైనా యథేచ్ఛగా దీపాలు వెలిగించుకోవచ్చు. ఈ సౌకర్యం ట్రాఫిక్ దీపాలకుగాని సముద్రతీర పట్నాలలో సముద్రపుటొడ్డు వైపునగాని వర్తించదు. ఏదైనా అవసరంవస్తే ఈ మూడురోజుల్లో విమానబాడి హెచ్చరిక చేస్తారు. పైగ్రామ కయ్యగానే దీపాలు ఆరిపెయ్యాలి. మళ్లీ 18 వ తేదీనుంచి దీపాలకు మామూలు తొడగాలి.

అడ్వొకేటు హౌండుకు సెలవు

చెన్నపురి, అక్టోబరు 13: అడ్వొకేటు హౌండ్ గారు 17 వ తేదీనుంచి సెలవుమీద పోతున్నారు. వారి స్థానే గానుగారు అడ్వొకేటుగా పనిచేస్తారు.

ఆర్. ఎస్. కె. సుందరం పిల్లలు వ్యవసాయాధికారికి సెలవు ఇచ్చారు.

శ్రీ ఓ. పుల్లారెడ్డిగారిని కాంట్రాక్టులకర్టరుగా వేసిన నియామకం ఇప్పటికి ఆపుచేశారు.

మసీదు నిర్మాణానికి హిందూవర్తకుని విరాళం

లాహోరు, అక్టోబరు 12: ప్రముఖ హైందవ వర్తకుడు, శ్రీ రాయ్‌సాహెబ్ కరందాస్, సిక్కోటేలో మహమ్మదీయులకు ఒక మసీదును కట్టించి యిస్తున్నారు. పంజాబు ప్రధాని మల్లిక్ ఖైజర్ హయాత్ ఖాన్ గారు నేడు సదరు మసీదునకు శంకుస్థాపన చేశారు.

గోధుమల దిగుమతి

లండను, అక్టోబరు 13: భారతదేశానికి బ్రిటిషుప్రభుత్వం సరఫరాచేస్తున్న గోధుమల దిగుమతి సంతృప్తికరంగా సాగిపోతున్నదని ఎమెరీ కామన్సుసభలో లిబరల్ సభ్యుడు గ్రహాం వైట్ వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ తెలియజేశాడు. 1944 అక్టోబరు 31 వ తేదీవరకు అందజేస్తామన్న గోధుమలను అందిస్తారా అని వైట్ ఎమెరీ ప్రశ్నించాడు.

మరణసుంకాలు

భారతదేశంలో మరణ సుంకాల శాసనాన్ని సవరణ చేయడానికి ఉత్తమ పద్ధతులేవో అంతాన్ని కురించి ఇండియా ప్రభుత్వంతో తాను ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు ఎమెరీ మంత్రి కామన్సుసభలో కార్మికసభ్యుడు వైర్ వేసిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశాడు.

స్టెర్లింగ్ నిల్వలు

బ్రిటిష్‌ప్రభుత్వం చేసిన నూతన నిర్వచనంవల్ల ఇండియాప్రభుత్వం లండనులో కూడబెట్టుకున్న స్టెర్లింగ్ నిల్వల గతి ఏమవుతుందో గమనించారా అని కన్జర్వేటివ్ సభ్యుడు బూత్‌బీ కామన్సుసభలో ప్రశ్నించగా, ఎమెరీ గత మంగళవారంనాడు కోశాధ్యక్షుడు సర్ జాన్ ఆండర్సనుఇచ్చిన సమాధానాన్ని మాడవలసి దని బదులుచెప్పాడు.

సర్ జాన్ ఆండర్సన్ సమాధానం వల్లగాని, ఎమెరీ ఉపన్యాసం వ

చలిరాత్రుల అపాయాన్ని పోగొట్టకోండి

చలిరాత్రులలో, చలిగాలిలోకి వెళ్లినే మీకు వైత్యం చేస్తుంది. అది న్యూమోనియాగా మారుతుంది. అందు చేత, జ్ఞాపకముంచుకొని యెప్పుడు పెప్సు పుచ్చుకోండి. అవి విష నివారకమను ఆఘ్రాణనులికలు.

పెప్సు మీకోట్లలో కరిగి అమూల్యమైన ఔషధసారాలను పుట్టిస్తుంది అవి మీశ్వాస తోకలనీ పూపిరితిత్తులలో కెళ్లిపోతవి. పెప్సు యీవిధంగా విషక్రిములను రూపుమాపి, మీ గొంతుకు, రొమ్ముకు, ఊపిరితిత్తులకు రక్షణ యిస్తవి. దగ్గు, వైత్యం, విషజ్వరం, రొమ్ము పడిశం మొదలయినవాటి నిత్వరగా పోగొట్టవి.

మందుల దుకాణాలందు దొరకును.

పెప్సు గాలు సీసాలలో ప్యాకింగు చేయబడి నీలు చేయబడును. కాయ్కు న్యూక్రి ఉపయోగించువిధానం కూడా పంపబడును.

మెసర్సు దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

పెప్సును పుచ్చుకోండి.

PEPS

క్రిమి సంహారకమగు ఆఘ్రాణ నులికలు.



లోకల్ డీలర్లు:—
ది జనరల్ యెలెక్ట్రిక్ కంపనీ (ఇండియా) లిమిటెడ్.
హాగ్మార్క్ హౌస్, హార్నిబీ రోడ్, బొంబాయి.
మరియు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.
మిలిటరీ సర్వీసులవల్ల సివిలియను వస్తువులకు అవకాశము లేనందుకు విచారించుచున్నాము.

నాగరిక నగరములలో ప్రఖ్యాతి పొందినది పారిస్ నగరమే!

నవీన ఉత్పత్తి! సాటిలేని కాంతి!

అభరణములకు అందమునకు వన్నెలలో ప్రాముఖ్యమైనవి

పానుమార్కు

పారిస్ పజ్రమే

మేము ధరలు తగ్గించినాము. నేటి నుండి ధరల వ్యాటలాగుతై వ్రాయుడు. తయారుచేయువారు:

T.S తంగవేలుపిళ్లై & G.K.సుందరరాజన్

బిగ్ బజారువీధి : : తిరుచినాపల్లి.

లోకప్రసిద్ధి పొందిన

పి. వి. రాజన్ అండ్ కంపెనివారి

శ్రేష్ఠమైన మదరాసు సత్యం

R. S. సుగంధ ముక్కుపొడి.

అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుడు.

తయారించేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెనీ, అర్కోణం Arkonam, N. A. Dt

హిందూపూరులో స్కూళ్లమూత

ప్లేగు రిలీఫ్ కమిటీ త్తీర్మానం

ప్లేగు నివారణనిధి స్థాపన

(మా విలేఖరుల వద్దనుండి)

హిందూపూరు, అక్టోబరు 11: గన్న టరోజు సాయంకాలము హిందూపురము ప్లేగు రిలీఫ్ కమిటీవారి అత్యవసర సమావేశము శ్రీ రావు సాహెబు ఆర్. రాజారావుగారి అధ్యక్షత క్రింద జరిగెను. హిందూపురమున ప్లేగులవల్ల కూలీలకు, తదితర నీదీనకు దొరుకుచున్న కూలీ సరిచిపోయినది కావునను, పురమును ప్రజలు వదలి వేసేరు స్థలాలకు వెళ్లినారు కావునను, నివారణ కార్యక్రమములో ఖర్చు నానాటికి పెరుగుచుండుటవల్లను యింకను మరికొన్ని మాసాలైనను నివారణ కార్యక్రమము జరుగవలసియున్నది కావున 'హిందూపురము ప్లేగు నివారణనిధి' ని స్థాపి పకమిటీవారు ఏకగ్రీవముగ తీర్మానించిరి.

ప్లేగు ఇంకను వ్యాపించుచున్నను మునిసిపాలిటీ మరియు విద్యాధికారులు స్కూళ్లు ప్లేగు వ్యాపించుచున్న పురమధ్యస్థలము నందే తెరచియుండుటవల్ల ఊరికి బైట నుండు విద్యార్థులు ప్లేగువల్ల వదలి వేయబడిన పురవీధులగుండా పాఠశాలలకు వెళ్లవలసియుండుటవల్ల అధికారులపైచర్యకు సభవారు చింతించుచున్నారనియు, ప్లేగు వ్యాపించుచున్నట్టి కాలమున స్కూళ్లను మూసి వేయుటకు గాని లేదా ఊరికి బైట అనుకూలముగానున్నట్టి స్థలములో స్కూలును విద్యార్థులకు హాస్టలుతోకూడ ఉంచవలెనని కోరుచు కమిటీవారు మునిసిపాలిటీవారినీ, విద్యాశాఖవారినీ, మరియు తదితర అధికారులందరినీ ప్రార్థించుచు ఏకగ్రీవముగ తీర్మానించిరి.

అనంతపురానికి జోన్నలు

అనంతపురం, అక్టోబరు 11: అనంతపురం జిల్లాలో పంటలు అంతగ తృప్తికరముగనున్నట్లుతోచుటచేతనున్నూ, ఆహార ధాన్యమునకు క్లిష్టస్థితి సంభవించకుండా అధికారులు జాగ్రతపడి బేసిక్ పద్ధతిక్రింద సంయుక్త కరగణాలనుండి నిన్న మొన్న సుమారు ఇరువదివేల బస్తాలు జోన్నలు తెప్పించి నిలువచేసి యున్నారు. ఇదివరలో తెప్పించియుంచిన బియ్యము ఇంకను రెండు మాసములకుపైబడి వాడుకకు కలవనియు, ఇంకను ఈ జిల్లాకు రావలసిన కోటాలు నిలిచిపోయి యుండుటచే వాటిని త్వరితముగా రప్పించి యుంచుటకు చర్యలు కైకొనబడు చున్నవనియు తెలిసినది.

తాడిపత్రి వంతెన

అనంతపురం, అక్టోబరు 11: పెన్నానదిపై తాడిపత్రికద్ద కట్టుచుండిన వంతెన పని ముగిసినది. సుమారు 4 లక్షల పైబడి అందుకు వ్యయమయినది. ఈ నెల మూడవ వారమున వంతెనపై రాకపోకలకు ప్రారంభము జరగు ఏర్పాట్లు చేయబడినవి. ఆస్టిన్ గారు ప్రారంభోత్సవము గావింతురని తెలియుచున్నది.

ఉ. విశాఖ కోస్తాగ్రామాలకు కొత్త డాక్టరు

శ్రీకాకుళం, అక్టోబరు 11: శ్రీకాకుళం కిడ్జన్‌లో గాలివాన దెబ్బతిన్న పిమ్మట చెలరేగిన విషరోగమైన మలేరియా, నంజు, రణగులు మొదలగు రోగములచే బాధపడుచున్నవారి నిమిత్తము ప్రభుత్వంవారు, శ్రీకాకుళం గవర్నమెంటు హాస్పిటల్‌కు అసిస్టంటు సర్జన్ గ శ్రీ జె. విశ్వనాథాచారిగారిని నియమించినారు. వీరు శ్రీకూర్మం కళింగపట్నం, గార, బుడుపల్లి, మోళిపుబందరు, బంగరుపేట మొదలగు 30 గ్రామములలో క్వినైను, యితర నివారణములకు కట్టుకట్టుము శ్రీకాకుళ లోయున్న వీదల్ జనవసతి గృహములలోని రోగులకు కూడ మందు లిచ్చుచున్నారు.

దండు నారాయణరాజుగారి స్మారక చిహ్నము

భీమవరం, అక్టోబరు 10: ఈ జిల్లాలోని కాంగ్రెసు ప్రముఖులందరు ఆదివారం రోజున కోపల్లెగారి సత్రములో శ్రీ॥ శ్రీ॥ దండు నారాయణరాజుగారి స్మారక చిహ్నము నెలకొల్పుటకుగాను సమావేశమైనారు. లక్షరూపాయలకు తక్కువ కాకుండా సొమ్ము వసూలుచేయుటకు తాలూకా వకటింటికి రెండు సభ్యులు చొప్పున వక కమిటీ యేర్పాటుకావబడినది. ఇదరు కమిటీకి శ్రీ దుతలూరి నారాయణరాజుగారు అధ్యక్షులుగాను, రావు॥ దు. రాజశేఖరరావు, కోపటి పేరాజుగారు సహాయకార్యదర్శులుగాను యెన్నుకోబడిరి.

విశాఖపట్నం, అక్టోబరు 8: పెద్దాపురం ఇన్ డాక్టరు శ్రీ చంద్రశేఖరంగారు నిన్న ఇన్ఫ్లుయంజా జ్వరంతో మరణించిరి. ఈ ప్రదేశవాసికి అడివలు మాస్ట్రీటు శ్రీ రావుబహదుర్ యస్. జోసపు డిగారు అధ్యక్షత వహించి, సభికులు కిరికి రూ. 475 ఇచ్చి బహూకరించిరి.

వివాహవయస్సు హెచ్చించవలెను

రావుకమిటి చిత్తుబిల్లులో గావింపవలసిన మార్పులు

ఏలూరు మహిళామండలివారి తీర్మానాలు

ఏలూరు, అక్టోబరు 8: ఏలూరుపట్టణ ప్రథమ మహిళామహాసభ నేటిమధ్యాహ్నం శ్రీమతి చుండూరు రత్నమ్మగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. సభకు సుమారు 5, 6 వందలమంది స్త్రీలు హాజరైరి. ముందుగా పాటలు, రాట్నము వేసు పోటీలు జరుపబడెను. శ్రీమతి పత్తిరాజు శ్యామలాంబగారు జండా స్థాపనచేసిరి. ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి జాస్తి పర్వత వర్ధనమ్మగారు స్వాగతోపన్యాస మొసంగిరి. అనంతరము అధ్యక్షురాలు శ్రీమతి చుండూరు రత్నమ్మగారు, శ్రీమతి ఈదర సుబ్బమ్మగారు శ్రీమతి శ్యామలాంబగారు శ్రీమతి అన్నె అనసూయగార్లు పన్యసించిరి.

తీర్మానాలు

ఈ క్రిందితీర్మానము లేకగ్రీవంగా ఆమోదింపబడెను.

1. రావు కమిటీవారు సూచించిన హిందూన్యాయశాస్త్రమునకు క్రిందిమార్పులు చేయవలసినదని సభవారు కోరుచున్నారు.

1. ఆస్తిపై తండ్రిని సర్వాధికారిగ చేయరాదు.

2. తండ్రి ఆస్తిలో కుమారులు, కుమార్తెలు సమాన భాగస్వాములుగ వర్తించాలి

3. వారసత్వ పద్ధతి స్త్రీపురుష భేదము లేకుండా సమీపబంధుత్వ సూత్రాన్ని అనుసరించి యుండాలి. అనగా ఏక గర్భజనితులైన స్త్రీ పురుషులు ఒక ఆస్తికి సమాన భాగస్వాములుగానూ, ఏకకాలవారసులుగానూ యుండవలెను.

4 ఒక వ్యక్తి చనిపోయినపుడు అతని వితంతు కోడలుకు భర్త ఆస్తిని పంచుకొని అనుభవించే హక్కు యుండాలి.

5 స్త్రీ ఆస్తివిషయంలో కూడ స్త్రీ పురుషులకు సమాన భాగ హక్కులుండాలి. అనగా ఆమె కుమారులు, కుమార్తెలు ఏకకాల సమాన భాగస్వాములుగా అంగీకరింపబడాలి.

6. ఈచట్టము ప్రకారము భార్యాభర్తలు అని ఋజువుచేసినచో భర్త ఆస్తిపై ఆమెకు హక్కుపోతుంది. ప్రస్తుత సమాజంలో హిందూ స్త్రీ అస్వతంత్రగా యున్నది.

ఇష్టము లేనిచో స్వేచ్ఛకు సాత్మయు కల్పించి ఆమె జీవితం భగ్నంచేయడానికి ఈమాట ఉపకరిస్తుంది. కనుక ఈ మాట తొలగించాలి.

వివాహము - విడాకులు

1. వివాహవయస్సు స్త్రీలకు 16, పురుషులకు 20 కి పెంచాలి. 16 సంవత్సరములలోపు స్త్రీలను సంరక్షకులు తమ ఇష్టం వచ్చినట్లు వివాహము చేయవచ్చును. దీని వలన స్త్రీల జీవితములను తమ స్వార్థపు కొరకు లేక ఆస్తికి ఆశచో బలియిస్తే అవకాశం ఉంది. అందుకే 16 సంవత్సరములలోపున పెళ్లి చేయరాదు యుండాలి.

2 రిజిస్టరు వివాహపద్ధతిలో కూడ స్త్రీకి 16 సంవత్సరములు రాగానే, పంచాయితీవారి అనుమతితో నిమిత్తం లేకుండా రిజిస్టరు వివాహం చేసికొనేందుకు ఉండవలెను.

3. (ఏ) విడాకుల చట్టములో 7 సంవత్సరము సూత్రమును 3 సంవత్సరములకు మార్చాలి. "శబ్దులు విడిచిపెట్టి సంక్రమించినవి కావూడదు" అనే వాక్యాన్ని తీసివేయవలెను

(బి) ఈ విడాకులచట్టము అమలులోనికి వచ్చినతరువాత జరిగే వివాహములకే గాకుండా అంతకుపూర్వము జరిగిన వివాహములకు కూడా వర్తింపవలెను.

పైతీర్మానములకాక, శ్రీ॥ శ్రీ॥ దండు నారాయణరాజు, కస్తూరి బాయి గార్ల మృతికి సానుభూతి దెల్పుచునూ, ఆహార పదార్థములకు పొదుపుగా వాడుచూ, పెళ్లిలో కూడుగాయలను పెంచవలెనని స్త్రీలను హెచ్చరించుచూ, ఆంధ్రరాష్ట్రము త్వరలో ఏర్పడవలెనని, ఏలూరులో కాలేజీ స్థాపన జరగవలెనని, ఏలూరులోని మహా శిశుసంరక్షణాలయములో లేడీ డాక్టరును నియమింపవలెనని, సత్యనారాయణపేట, తూర్పుపేటలలో స్త్రీలకు మరుగుదొడ్లు కట్టింపవలెనని, తీర్మానములు కావింపబడెను.

రాజకీయ ఖైదీలను వదలవలెనని, జిన్నా గాంధీగార్లు మరల రాజీప్రయత్నములు చేయవలెననికూడ తీర్మానములు గావింపబడెను. (స్వ. వి.)

మునిలోకలలో

తుని, అక్టోబరు 10: యీ పట్టణంలోనూ, కొన్ని పరిసర గ్రామములలోనూ కలరా జాడ్యము ఆరంభమయి సుమారు 1) స్త్రీలు, యీ రెండు రోజులలోనూ యిచట మరణించినందున యీ పంచాయితీ బోర్డు వారు శ్రద్ధ తీసుకుని సదరు వ్యాధిని, నిరోధించుటకు ప్రయత్నములు చేయుచున్నారు. యీ సందర్భములో యిచటి హైస్కూలు మేనేజ్‌మెంటువారు సదరు స్కూలుకు నిన్నటినుంచి వారం రోజులు శెలవిచ్చిరి.

డూడుమూ ప్రాజెక్టు

అగ్రిమెంటు రద్దుకు కారణమైనదై యుండవచ్చు!

శ్రీ కమ్మిశెట్ల వెంకట సుబ్బారావుగారిచ్చు వ్రాయుచున్నారు:—

జయపురం సంస్థానమందలి డూడుమూ ప్రాజెక్టుకు తాత్కాలికముగా సన్నయట్టి నామన్న బావురుబరు ముదాస్ ఉక్కుకర్మాగారపు త్వరలోనే మళ్లీ యీ ప్రయత్నం సాగిస్తామనికూడా చివర కర్మనీస్లు తుడిచేమాట కూడాఉంది!

జయపురం ఎస్టేటుతో శ్రీకొండి రామమూర్తి రిహాయాములో మద్రాసు ప్రభుత్వము చేసుకొన్న అగ్రిమెంటును వీలెందుకు రద్దుచేయించేరో మనకు చెప్పలేదు. మహారాజాగారు మాత్రం అగ్రిమెంటు వదలుకొన్నారంటారు! ఆ అగ్రిమెంటులో ప్రభుత్వానికి విరుద్ధమైన షరతులేవైనాయుంటే వీరు యెందుకు బహిరంగంగా చెప్పరు? అట్టాటి విషయమే లేకపోతే యీఖ్యాతి బడ్డ భారతీయుడికి దక్కకూడదనా? లేక యీ ప్రాంతం బాగుపడడానికి వీరికి సవతిక్రిమా? అదీకాకపోతే యీ ప్రాజెక్టు పనిఆ తాముందుముందు యే బ్రిటిషు యు. కె. సి. కంపెనీకైనా వప్పజెప్పాలని వీరి ఆలోచనలు. ఇదు గూర్చి సంతృప్తికరమైన సమాధానం చెప్పడం యీ ఉభయ ప్రభుత్వాలకీ ధర్మం ప్రజలుకూడా అందోళన చెయ్యాలి.

విశాఖజిల్లా విభజన

శ్రీకాకుళం మునిసిపాలిటీ తీర్మానం

శ్రీకాకుళం, అక్టోబరు 11: శ్రీకాకుళం మ్యూనిసిపల్ కౌన్సిలు సభ్యులు కౌన్సిలు భవనమున 10 తేదీన వైస్ చైర్మెన్ శ్రీ బరాటం శంకరనారాయణశెట్టిగారి అధ్యక్షతను సమావేశమై హైస్కూలులలో షరూకు 88 సం॥రము పైగా కసరత్తు చేస్తూగా పనిచేసిన శ్రీ సేనా నరసింహపంతులుగారు మరణించినందున సానుభూతి తీర్మానము గావించిరి.

విశాఖపట్నం జిల్లా చాలా విస్తీర్ణం కలిగియున్నందున ప్రజాసౌకర్యమునకు పరిపాలన సులభపరుచుటకు రెండుగా నగరేర్పరచాలి యీ శ్రీకాకుళం డివిజను, పార్వతీపురం డివిజను, చిపురుపల్లి తాలూకాలను ప్రత్యేకముగా జిల్లా స్థానాలు చేసి శ్రీకాకుళమును జిల్లా ముఖ్యపట్టణముగా శ్రీకాకుళం జిల్లా యని పేరు పెట్టవలెనని మదరాసు ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానము లేకగ్రీవముగా ఆమోదింపబడెను.

రేపల్లెతాలూకా నూలు సప్లైలో లోటు

బందరు, అక్టోబరు 8: రేపల్లె తాలూకా యూరను కమిటి డైరెక్టరు శ్రీ చలపతిరావుగారిట్లు వ్రాయుచున్నారు:

రేపల్లె తాలూకా నూలు రేషనింగు విధానము 7/9/44 వ తేదీన కంటూరుజిల్లా బెక్ వైయిల్ కంట్రోలు ఆఫీసరు, పి. వి. సుబ్బయ్య పంతులుగారు ప్రారంభించిరి. కాని ఇంతవరకు నూలు రేషనింగు విధానమునుపరిచి వెలకుకావలసిన నూలులో కొంతమాత్రమే ఇవ్వబడినది.

ఇచ్చినది. ఇవ్వవలసినది

నె 20 రు నూలు పౌ 19 పౌ 50

నె 40 రు నూలు ,, 25 ,, 80

నె 60 రు నూలు ,, 15 ,, 25

నె 21 రు నూలుమాత్రము ఒక వారము రోజులవరకే పనిని కల్పించును. తక్కిన మూడువారములు పనిలేక నిరుద్యోగులుగా వుండవలసినదే మద్రాసు రాష్ట్రీయ నూలు కంట్రోలు ఆఫీసరుగారు చెప్పినప్రకారము చూస్తే మనరాష్ట్రీయునకు నూలుకరవు లేదనే చెప్పవలెను. ఈ నూలు కొరతకు కారణము ఏమైనది తెలియకున్నది కనుక వెంటనే ఈ నూలు పంపిణీ విధానమును గురించి మద్రాసు రాష్ట్రీయ నూలు కమీషనరుగారు శ్రద్ధవహించనియెడల నూలు మీద ఆధారపడిన చేనేత పారిశ్రామికులు కష్టనష్టములకు లోనుకావలసి యుందురు.

మదనపల్లి, అక్టోబరు 9: మదనపల్లి ఆర్యవైశ్య యువజన సంఘము యొక్క తృతీయ వార్షికోత్సవము కర్నూలుజిల్లా వైశ్య యువజన సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. సుబ్బరాయశెట్టిగారి అధ్యక్షతను నిన్నటి దినము హోటళ్లలోనందు జయప్రదముగ జరిగెను. శ్రీ యం. వి. పాపన్నశెట్టిగారు అధ్యక్షుని సభ్యులకు పరిచయము గావించిరి. శ్రీమతి చేజర్ల రామరత్నమ్మ (కాళహస్తి) గారు సభను ప్రారంభించిరి. సుబ్బరాయశెట్టిగారికి, రామరత్నమ్మగారికి యువజనసంఘముతరఫున స్వాగత పత్రములను శ్రీ పి. శ్రీనివాసులు, ఒ. నాగలక్ష్మమ్మగార్లు సమర్పించిరి.

శ్రీ పి. వేటి వేంకటకృష్ణయ్యగారు నూతనకార్యవర్గానికి అధ్యక్షులుగను, యం. యస్. కృష్ణశెట్టిగారు కార్యదర్శిగను ఎన్నుకోబడిరి. (స్వ. వి.)



శ॥ రెండువందల సంవత్సరములపూర్వము తీరిగగ్గినప్పుడు స్నానముచేయుటన్న అదొక గొప్పవైభవము. అంతఃపురస్త్రీలు పత్తియిన రాపిలకమీద మేనువాల్చి సగౌరవముగా పడుండియుండగా పరిచారికలు దుడుకుకాయలనుండి సుడుగు తీసి అవయవములకు రాచి మైలను తీసి స్నానము చేయించుచుండిరి.

అయితే నేడు దీనికన్న మేలైన, అనుకూలమైన పద్ధతియున్నది. అదియే హమాము సబ్బు. దీనియొక్క సువాసనయుతమైన నురుగు చర్మరంధ్రములలో లోతుగాజొచ్చి, మైలనుతీసి, ఒళ్లాసనమును గలుగజేసి, పుష్టిగలిగింపగలదు.

HAMAM

హమాము

మీ స్నానమునకు గొప్ప సబ్బు.

A TATA PRODUCT

టాంకో సేల్సు డిపార్టుమెంటు,
మద్రాసు - సికింద్రాబాదు.

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్., టాటాపురము - బొంబాయి

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్డాఫీసు:

"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు" సాత్తుబీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:

యెస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, పాంటిరోడ్డు, పరకపాలెం.

బొంబాయిలోను, మద్రాసుప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్‌ఆఫీసులు కలవు.

జారీచేసి, చందా వేయబడినమూలధనము	రు.	60,00,000
30-6-44 తేదీకి చెల్లించిన మూలధనము	..	33,48,581
రిజర్వుఫండు	..	32,00,000
30-6-44 తేదీకి డిపాజిట్లు	..	9,91,53,000

అన్నిరకముల డ్యాలింగు వ్యాపారము చేయబడును. విపరములకు బ్యాంకు హెడ్ఆఫీసుకైనా వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్, కార్యదర్శి.

బ్రిటానియా డైమండ్ కంపెనీ

రంగూన్‌కమలములు తయారించువారు. తిరుచినాపల్లి. ప్రస్తుత నిర్ణీత ధరలు

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్ ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	రంగూన్ ఎరుపు	పైకి
3	రు.140	రు.130	123	80	
4.4½	125	115	108	65	
5.6	100	90	83	55	5-6 75
7.8	90	80	73	50	7-10 65
9.10	80	70	63	45	11-2 50
11.15	70	60	53	40	
16.25	65	55	48	38	పువ్వు
26.35	55	45	38	35	సైజు
36.50	50	40	33	30	వ్యాసం 4/8/-

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ కీధి, తెప్పకుళం.

పరిస్థితులు వృద్ధియైన అనంతరము

రాబిన్‌సన్స్ పేటెంటు బార్లీ

తరిగి విరివిగా అందుబాటులో యుండును.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

వైద్యామృత

క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును. మైదమునని చేయువారికి అత్యుత్తమము.

మలబార్ ఆయుర్వేదిక్ వర్క్స్
ఎం. పి. పి. ఎస్. ఎర్నాకులం

శివాజీ కుట్టు దారము

పట్టి కుట్టుటకును మీ కిమ్మనారము జరుగుటకును శివాజీ కుట్టు దారము కొనుడు.

ఇండియాలో తయారుచేయబడినది:

ఆక్టిత్రెడ్ కంపెనీ లిమిటెడ్,
బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగు,
అపోలోవీధి, బొంబాయి.

Emergency call

The I.A.M.C. urgently needs Licentiates

The army offers scope for specialization in all branches of surgery and medicine with improved facilities for professional and technical training.

Qualifications: Applicants must be fit for active military duty, below 45 years of age and possess the L.C.P.S., L.S.M.F., L.M.F., L.M.P. or an equivalent medical qualification, entitling them to be registered medical practitioners.



Licentiates receive their commissions direct into the Indian Land Forces and are posted to the I.A.M.C.

"A" CLASS SERVICE: Provides for general service and an opportunity for service overseas. Pay Rs. 400 p.m. for 2nd Lieuts. to Rs. 1,350 p.m. for Lieut.-Colonels.

"B" CLASS SERVICE: For service within Indian limits. Maximum promotion to rank of Captain. Pay from Rs. 250 p.m. for 2nd Lieuts. to Rs. 550 p.m. for Captains.

SPECIAL PAY AND ALLOWANCES to officers of either "A" or "B" class service:-

Antedate of Commission up to 2½ years reckoning for pay and promotion at the rate of 3 months for every year of professional experience. *Specialist Pay* amounting to Rs. 100 p.m. *Charge or Command Pay* from Rs. 30 to Rs. 240 p.m. *Outfit Allowance* Rs. 733. *Gratuities* one month's average pay for each completed year of service. *Pensions* Disability, Family and Widows' Pensions, as laid down by Regulations for I.A.M.C.

Full particulars and application forms obtainable from:-The head of the Provincial Medical Department (Surgeon-General or Inspector General of Civil Hospitals) or the Director-General Indian Medical Service, New Delhi, or from Officers Commanding, Indian Military Hospitals or the Director of Medical Services, G.H.Q. New Delhi.

Indian Army Medical Corps

Full particulars and application forms obtainable from the head of the Provincial Medical Department (Surgeon-General or Inspector-General of Civil Hospitals) or the Director-General, Indian Medical Service, New Delhi, or from Officers Commanding Indian Military Hospitals or the Director of Medical Services, G.H.Q., New Delhi.

AAA 1029

బహిష్టు ఏకారణముచేతనైనా నరే 4, 5 మాసములుగా నిలిచిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గంటలలో గుణము కన్పించును. చెరుపులేదు. ఖరీదు రు 2/8. సంతాన నిరోధమునకు "పర్యతి" శాశ్వతము రు. 3-0-0. శాస్త్రీయముగ రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.

Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
Stockists:- Appah & Co., Esplanade, Madras.



అలెన్ బరీస్ ఆముదము మిక్కిలి స్వచ్ఛమైనది వెకటుగానుండదు. వాసన ఉండదు. మలబద్ధకమును పోగొట్టును. పెద్దలకు పిన్నలకు పనికివచ్చును.

తయారుచేయువారు:

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్,
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటుకాబడినది.)
క్లైవ్ బిల్డింగ్సు, కలకత్తా.



C05.i.39

పండితరత్న సోరిరామశాస్త్రుల వారి
క్షీరవర్ధని
తల్లిపాలనువృద్ధిచేయును. అన్నిచోట్లదొరకును
ఆయుర్వేదనిలయము, బెజవాడ.

ఇష్టం లేకపోతే సరి ఏదో ఒక సౌకు!

భారతీయులలో ఐకమత్యం లేదనడం అసంగతం

బ్రిటిష్ ప్రచార వైఖరిగూర్చి అమెరికా పత్రిక వ్యాఖ్య

న్యూయార్కు, అక్టోబరు 10: గాంధీ - జిన్నా సమావేశంలోని అంతరార్థాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ 'అమెరేషియా' అనే ఒక అమెరికను పత్రిక ఇలా వ్రాసింది:

"క్రిప్సు రాయబారం భగ్నమైపోయింది మొదలుకొని ఇండియాలోనూ, ఇతర త్రోవలూడా సాగుతున్న బ్రిటిషు ప్రచారపు నొక్కుడు తాటికీ తగిలి ఒకే ఒక కారణంయిదనే సాగిపోతున్నది. ఇండియాలో వారిలోవారికి ఐకమత్యం గట్టిగా కుదిరేవరకూ తనయింటికి తాను యాజమాన్యం వహించి తనయిల్లు తాను చక్కబెట్టుకొనే తాహతు గలదిగా దాన్ని పరిగణించ వీలులేదు. నిజం చెప్పవలసివస్తే, బ్రిటిషువారి ఈ అభిప్రాయం పూర్తి అబద్ధము, ధర్మబాహ్యమున్ను.

నిజ మేమంటే—భారతదేశానికి స్వాతంత్ర్యమిచ్చే ఉద్దేశం బ్రిటనకు ఏకోశానా లేదు. భవిష్యత్తులో ఏ రాజకీయపరిష్కారం కొత్తగా చేసుకోవలసివచ్చినా, సరే పరిష్కారానికి భారతదేశంలోని 562 మంది సంస్థానాధీశ్వరులున్నూ విధిగా అంగీకరించవలెనంటూ బ్రిటను మొండిపట్టుదల పట్టుకూర్చుండడమే ఇందుకు ప్రబల నిదర్శనం. లేకుంటే, ఇరవైఏళ్లకి బ్రిటిషు రక్షణ లేకుండా చేసే పరిష్కారానికి ఆ నిరంకుశ ప్రభువులు తమంత తామై సమ్మతించి ఒప్పుకోరని స్పష్టంగా తెలుస్తున్నప్పుడు మళ్లీ మళ్లీ ఈ పట్టుదల యెందుకో యెవరికి తెలియదని?

హిందూముస్లిం సమస్య

అయితే, హిందూ-ముస్లిం వైరుధ్యం ప్రశ్నమాట ఏమిటంటారేమో! ఈ సమస్యను బ్రిటిషుప్రచారకమండలివారూ, హిందూ-ముస్లిం ఉభయసంఘాల్లోని చిన్న చిన్న వర్గాలవారూ కావలెనే కృత్రిమంగా చిలవలు పలవలు చేసి పెద్దసమస్యకింద పెంచివేశారు. హిందూ-ముస్లిం వైరాలు గంగలో నిజంగా ఐకమత్యం యెక్కడ నాటుకొని పోతుందో అని గడగడలాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రతిబంధకాలు కల్పించడంలో బ్రిటిషువారికి సమ్మిళితబట్టలు కూర్చున్న పెద్ద పెద్ద భూస్వాముల విషయంలో ఇది ముఖ్యంగా అక్షరాలా నిజం.

వేలకు వేలమంది కాంగ్రెసు నాయకులను జెయిళ్లలో బంధించడానికిన్ని, ఇండియానుంచి వచ్చే వార్తల్లో స్వాసక్తులంగా ఉత్తరాంశాలు కత్తిరింపులు బహుళంగా సాగించడానికిన్ని బ్రిటిషు ప్రభుత్వం తమస్థాయిలో వదధికాలాలనూ పూర్తిగా వినియోగించారు. భారతదేశంలో అమెరికను ప్రతికూలాభిప్రాయాన్ని రేపడానికిన్ని, అమెరికాలో అదేవిధంగా భారత ప్రతికూలాభిప్రాయాన్ని వ్యాపింపజేయడానికిన్ని సరే బ్రిటిషు ప్రభుత్వంవారు తమ ప్రచారకమండలి బాగా ఉపయోగించుకొన్నారు. ఇండియాలో పట్టి అసైకమత్యం తప్ప మరేమీ లేదని ముఖ్యంగా బ్రిటిషుప్రజలకూ, అమెరికను ప్రజలకూ నచ్చజెప్పడానికై వారు పడ్డప్రాణాలకు పరిమితి లేదు. ఈ వుద్దేశ్యం పట్టి తప్పకుండా వుద్దేశ్యం. భారతీయ ప్రజలలోని వారి జీవితాల్లోనూ, సాంఘిక ఆర్థిక అంతస్తుల్లోనూ, శాసనసభా వ్యవహారాల్లోనూకూడా తక్కిన ప్రపంచదేశాల్లో యెంతటి ఐకమత్యం వున్నదో అక్కడా అంతటి ఐకమత్యానికి అంతేమాత్రమూ లేదు. ఒకవేళ అసైకమత్యం ఎప్పుడన్నా కనబడుతుందంటే అది యెప్పుడో తెలుసా? భారతస్వాతంత్ర్యం ప్రాప్తికి కాంగ్రెసువారి పరిష్కారం తప్పనిసరి సాధనమని ప్రభుత్వంవారు బిగదీసుకొని కూర్చున్నప్పుడు ఒకప్పుడే ఏమి అసైకమత్యం కనిపించినా, మిగతా అప్పుడు ఆ మాటే కనిపించదు.

భారతదేశమే గనక స్వతంత్ర దేశమయినట్టయితే తతిమా అనేక దేశాల్లోవలెనే అక్కడ కూడా రకరకాలయిన ఆర్థిక, సాంఘిక, మతసమస్యలు ఉత్పాతిగా ఉంటే వుటాయనీ, వాటిని అదేయుమామూలు ప్రజాస్వామికవిధానాలతో ఎగ్గులూ తిట్టులూ లేకుండా సుఖంగా నివ్విహించుకోగలనీ బ్రిటిషువారు విదేశీయులందరికీ స్పష్టంగా తెలిసేసమయమే కాని, నిజానికి ఇండియా స్వతంత్రదేశం కాదు కాబట్టి, ఆ దేశీయులు కటికదాస్యానికి, రాజకీయ దాస్యానికి పాత్రులు చేయబడినారు కాబట్టి ఇప్పుడిక వారికి మిగిలిన ఆయుధమల్లా సంపూర్ణ జాతీయ ఐకమత్యమొక్కటే."

20 లక్షలమంది ఉపాధ్యాయులు

ఇండియాలో నూతన విద్యావిధానం

కేంద్రప్రభుత్వ విద్యాసంఘ సలహాదారుడు జాన్ సార్జెంటు అమెరికాలో పర్యటనం చేస్తున్నప్పటర్భంలో యుద్ధానంతరం భారతదేశంలో 20 లక్షల మంది ఉపాధ్యాయులను తయారుచేయడ మవుతుందని తెలియజేశాడు వీరిలో చాలామందికి అమెరికన్ కళాశాలల్లోను, శిల్పవిద్యాలయాలలోనూ ప్రత్యేక సాంకేతిక శిక్షణ యివ్వడానికి విపుల సన్నాహాలు జరుగుతున్నవనికూడా అన్నాడు.

జాన్ సార్జెంట్ ఇంకా తెలియజేసిన విశేషాలు ఇవి: "యుద్ధానంతరం భారతదేశంలో విద్యావిధానాన్ని రెండుతత్వాలతో కొనసాగిస్తాము. అవి 1. సర్వత్ర ఆచరణీయ సమస్యలను పరిష్కరించడం 2. భారతీయ ఉపాధ్యాయులకు అన్యదేశ విజ్ఞానమికాసాన్ని సమకూర్చడం.

ఈ రెండు లక్ష్యాలను సాధించడానికి అమెరికాలో ఈ తరీఫీదు బాగా ఉపయోగపడుతుందని మా విశ్వాసం. ఇదివరకు అమెరికాలో విద్యాభ్యాసానికి వచ్చిన భారతీయవిద్యార్థులకు సరియైన సలహా ఇచ్చేవారు లేనందువల్ల వారు ఆ విద్యాభ్యాసంవల్ల పూర్తిఫలితాన్ని పొందలేకపోయారు. ఇకమీద ఇలా జరగకుండా చేయడమవుతుంది.

అమెరికాలో చదువుకోడానికి వచ్చే భారతీయ విద్యార్థుల ఆతిథ్యదక్షోరణిం చూసి అమెరికనులలో కొందరు భీతిచెందుతున్నారు. విద్యార్థుల స్వతంత్ర భావ ప్రకటనను ఆరికట్టే ఉద్దేశం మా కేమాత్రం లేదు. అమెరికాలో విద్యాభ్యాసానికై వచ్చే భారతీయులకు తగిన ఆర్థికసహాయం వుండేట్టు, మంచిఆరోగ్యకరంతులై వుండేటట్లు శ్రద్ధవహిస్తాము. ఉన్నత విద్యాభ్యాసానికి తగిన పునాది వున్నవారినే అమెరికాకు పంపడం జరుగుతుంది.

యుద్ధమయిన తర్వాత చాలామంది విద్యార్థులు విద్యార్థినులు విదేశాలలో విద్యాభ్యాసం చేయాలనే సంకల్పాన్ని విరమించుకున్నారు. యుద్ధం పూర్తి కాగానే చాలామంది ప్రయాణమవుతారనే ఆశించవచ్చు.

'సి' తరగతి ఖైదీల కష్టములు

స్థానికంగా సహాయం చేయవలసిన వఆశ్యకత

శ్రీ ప్యారీలాల్‌గారి సూచన

నాగపూరు, అక్టోబరు 10: 'సి' తరగతి ఖైదీల యిబ్బందులనగూర్చి ఒక కాంగ్రెస్ ప్రచారకుడగు ఎన్. ఎన్. నోటీగారు గాంధీమహాత్మునికి వ్రాసినలేఖకు ప్రత్యుత్తరముగా మహాత్ముని కార్యదర్శి ప్యారీలాల్‌గారిట్లు చెప్పుచున్నారు: 'సి' తరగతి ఖైదీల యిబ్బందులను మహాత్ముడు బాగుగా నెరింగియున్నాడు. ఖైదీలను తరగతివారీగా విభజించుటను ఆయన నిరసించియున్నాడు. ఈ విభజన రాజకీయ ఖైదీలకును, రాజకీయేతర ఖైదీలకును విచక్షణ చూపుటలేదు. ఈ అనర్థమును తొలగించుటకు ఆయన ప్రయత్నించెను. కాని అందువల్ల కలిగిన ఫలితము పరిమితముగానుండెను. ప్రజలలో ప్రచారము గావించి, ప్రజాభిప్రాయమును ప్రభుత్వమువారు అంగీకరించుటలు చేయుటొక్కటే ఈ యిబ్బందులను తొలగించుటకు మార్గము. ఈ లోపల, రాజకీయ యుద్ధదభిమానము కలవారును, సపన్నులును స్థానికముగా 'సి' తరగతి ఖైదీలకు అవసరమైన సౌకర్యములు గావించి తోడ్పడవలెను.

చావుపన్నుల బిల్లు - ప్రభుత్వము విరబుచుకొనలేదు

ఢిల్లీ, అక్టోబరు 10: ఇండియాలో ఎస్టేటు యజమానులు చనిపోయినపుడు వారసులు ఆస్తిగైకొనునపుడు చెల్లింపవలసినచావుసుంకములు గైకొనుటకు శాసనాధికారం లేదని ఫెడరలు కోర్టువారు తీర్మానించిననుగూడ, ఈ పన్నువల్ల చాలరాబడి ఏర్పడుచుకనుక ప్రభుత్వంవారు విడచిపెట్టేటట్లు లేదు. ఇండియా ప్రభుత్వ చట్టమును, పార్లమెంటులో సవరించియైన శాసనాధికారంపొంద ప్రభుత్వంవారుద్దేశించుచున్నారు.

మదరాసు పెనిటెంషియరీ అధికారేతర ప్రేక్షకులుగ ఎం. అచ్చన్నచెట్టి, ఆర్దంకి వరదప్పచెట్టి, పి. ఎస్. శేషాచలం చెట్టి, శ్రీమతి ఎం. ఎస్. క్లబువాలా గార్లు ప్రభుత్వంచే నియమింపబడిరి.

'తహదీర్' హిందీ చిత్రంలో చారిలాల్ 'సాగర్'లో నిన్నటిరాత్రి

కూష్మాండు ప్లాన్:

శ్రీ వెంకటరంగయ్యగారి ప్రసంగం

చెన్నపురి, అక్టోబరు 13: "కూష్మాండు ప్లాను సూచించిన మహామాగాణ విభజనవల్ల, ప్రచ్ఛన్న విభజనవచ్చి, పాకిస్తాను వల్ల వచ్చే అనర్థాలు వస్తాయి తప్ప దాని వల్ల కలిగే ప్రయోజనాలు మాత్రం కలుగవు. మైనారిటీ సమస్యపరిష్కారం కాదు. పాకిస్తానువల్ల 3 కోట్లహిందువులు హిందూస్తాన్‌నుండి తొలగిపోయేట్లయితే, ఈ కూష్మాండు ప్లాను వల్ల దాదాపు 4 కోట్ల హిందువులు పోతున్నారు. 100 కి 75 మంతులున్న హిందువులతో 25 మంతు ముస్లింలకు సమానాధికారాలివ్వటం ఏ సబబు? ఇచ్చినా క్రైస్తవులు మన్నారు మైనారిటీ మాటేమిటి? సంస్థానాల గతేమి. రక్షణమున్న గుబురుతో కార్యభారం వేసిన బలహీనమైన కేంద్ర ధరించలేదు ఈయన ప్లాను ఈ సమస్యను కొంతవరకే పరిష్కరిస్తుంది కాని, సాంతంగా పరిష్కరించదు" అని శ్రీమాడిపూడి వెంకటరంగయ్యగారు నిన్న సాయంత్రం తాంబరం క్రైస్తవకళాశాల చాత్రసమితిలో కూష్మాండ్ ప్లాన్ హిందూముస్లిం పరిష్కారాన్ని గూర్చి మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ వెంకటరంగయ్యగారిట్లా చెప్పారు. కూష్మాండు ఆస్సర్డు విశ్వవిద్యాలయాచార్యుడు క్రీస్తుతోనూ, అంతకు పూర్వం గూడా ఇండియాకు వచ్చి మనసమస్యలు తెలుసుకోవాడు. దేశనాయకులతో గూడా సంప్రదించాడు. భారతదేశ అఖండత్వం చెడకుండా, స్వేచ్ఛ వుండేటట్లా అనేది ఇప్పటి మనసమస్య అయిపోయింది. కలసివుండి స్వేచ్ఛగ వుండవచ్చునని హిందువులంటారు! విడిపోతేనేగాని స్వేచ్ఛలేదనిముస్లింలంటారు. ఈయన ఒక పరిష్కారం సూచించాడు. ఆర్థిక అవసరము ముఖ్యమనీ, అందులో భారతదేశం ఏకంగా వుండాలంటూ మైనారిటీలనుబట్టి మహామాగాణాలుగా విభజించాలన్నాడు. సింధుమైదానం (2) గంగామైదానం (3) గంగా, బ్రహ్మపుత్రమైదానం (4) దక్కను పీఠభూమి అని. ఇవి మహామాగాణాలక్రింద విభజించాడు. దీన్నే 'రీజియనలిజం' అంటారు. ప్రతి మహామాగాణానికి ఒక శాసనసభ కార్యనిర్వాహకవర్గం వుంటాయి". కేంద్ర శాసనసభ వుండదు. కేంద్రానికి విదేశీ వ్యవహారాలు, రక్షణ, టారిఫ్‌లు, కరన్సీ, కంట్రోలు వప్పజెపుతారు. ఈవిధంగా నిర్వహించటానికి కష్టమ్సుస్యూటీ సలహాలు సూచించాడు. ఇంకా డబ్బు చాలకపోతే ఆ యా మాగాణాలనుంచి సలహాలు చెయ్యమన్నాడు. అవసరమైనప్పుడు కొందరు ఇస్తారు. కొందరు ఇవ్వరు. గనుక ఈ మహా కార్యభార నిర్వహణానికి తగినబలం వుండదు. పైగా మాగాణాలప్రతినిధులు కేంద్ర శాసనసభకు వస్తారు కాని వారు తమ తమ మాగాణాలవారి చెప్పచేతలప్రకారమే చేస్తారుకాని చర్చలనుబట్టి ఆయా సమస్యల మంచి చెడ్డలబట్టి వర్తించరు. అందువల్ల ఇదొక నానాజాతిసమితి మాదిరి తయారు అవుతుంది. సర్వ స్వతంత్ర రాజ్యాలు కావాలనే పాకిస్తాను వాదులకిది ఎలా సంతృప్తి చేకూరుస్తుంది? కేంద్రశాసనసభకు బాధ్యతలు కొద్దిగా వుంటాయి గాని వాటిని నెరవేర్చే శక్తి వుండదు కేంద్రం నామమాత్రమే అవుతుంది. విదేశీయ పత్రికారచయితలు, పెద్దమనుష్యులు ఈ దేశం వచ్చి తిరిగి, సమస్యల అవగాహనచేసుకొని కష్టమ్సుబన్చార్లు పరిష్కారాలు చేస్తారు. అదేకాక ప్రజలు వీటినే శిరోధార్యాలుగా తీసుకుంటారు. కూష్మాండ్ అంటివాడు గ్రామాలు ఇంటి భారతరాజ్యం గానికి యిదే కొంత ప్రమాణంగాకూడా రాజకీయ వేత్తలు తీసుకుంటారు. అందువల్ల ఇల్లాంటి మిడిమిడిజ్ఞానంతో సగం సగం పరిష్కారాలు చేసేవారి గ్రామాలు మనకు అనర్థకారకాలేకాని ప్రయోజనకారులు కాజాలవు.

కుష్ఠు, బొల్లి పగైరా
మేహనుచ్చిలు, సెగి, పనాయివ్యాధులకు.
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

కాస్త రకాలు! క్రొత్త పోడి!!
నవరకు బంగారు - కాదలినప్పుడు కొన్ను చేసుకోవచ్చును.

ఉంగరములు



ఇవి బంగారు గిల్టువేసినవి కాదు లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడిగబడి యుంటి. కొద్ది ఖరీదు! ఎక్కువ గారంటీ.

మా ఖాతాదారులందరు మా టి.సి.యస్. సోడైట్ మెటల్ వగలు కొన్ని సందర్భాలయిన తరువాత ఇన్న రేగ్గు నున్నవి, అట్లు రేకుంటా చేయబడినదని వ్రాసిన లేఖలను మేము ఈ జీవితాల గ్యారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టుతున్నాము.

ఉంగరము 1-కి రూ. 10-0-0.
వి. పి. బాక్సి రూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో.,
280, వాల్‌టాక్సరోడ్, పి. టి. మద్రాసు.
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్ప శెట్టిగారు,
గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

దీపావళి ఆకర్షణ

విజయవంతమగు
5-వ వారము
13-10-44 శుక్రవారం నుండి
సెలెక్టులో
ప్రదర్శనములు యథాప్రకారము
16-10-44 సోమవారం
సా॥ 3 గం॥కు అదనపుప్రదర్శనము
తరుణమునకు తగిన
ప్రకాష్‌వారి చిత్రము
పోలీస్
నటీనటులు:
ప్రేం అదిబ్, రత్నమాల, జీవన్
బోవు చిత్రము:—
బారి—బాత్
మక్‌హార్ ఆర్టు ప్రొడక్షన్‌వారి చిత్రము.

బహుమానము రు. 1,000.

మెనో లైఫ్ పిల్సు అనేకరోగాలుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో రక్షపరచును. వెల రూ. 5-8-0 మెన్సోలైఫ్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేకూర్చుశక్తిగలది వెల రు. 12-4-0
గ్యారంటీ: సాంబ: 2 నం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప బెషధము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 1000 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi, LAHORE, 3 (2-91)

జాతకఫలములు

జననసేది జననకాల ఘటియలుగాని, ప్రస్తుత యింటిమంటు వయస్సుతో 2 అరచేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు, కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 25 పలములు వ్రాసి రు 2/4/- లకు వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకముకు సంబంధించినవి) గాని ఒక సంవత్సర మాసఫలములకుగాని రు 1/4/- అగును. (తాయెత్తులు గూడ యీయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,
గోపాలపురం & పోస్టు (వయా) తణుకు. (ఎం. ఎస్. ఎం. రైల్వే) తూ॥ గోదావరిజిల్లా.

విరేచన బద్ధకం

ఉపేక్షచేయు ఎడ్డు అట్లా చేస్తే

1. ఆలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద మొటలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

మూడవవారము రెండుదినములకు మాత్రమే పొడిగించబడినది.
1944 అక్టోబరు 14, 15 శని, ఆదివారములు
ప్రభాత్‌లో
మినర్వా వారి
"పఠాణ్-కా-సౌదాగర్"
ది 16—10—44 నుండి
"హరిదాస్"

బ్రహ్మాండమైన దివాళి కార్యక్రమము - 2 వ రోజు

సాగర్‌లో

రోజూ 3 ఆటలు మ॥ 3; సా॥ 6-15; రా॥ 9-30 గంటలకు.

మహబూబ్ వారి ప్రొడక్షన్

తఖ్‌దీర్

నటించినది: మోతీలాల్, చంద్రమోహన్, చార్లీ, నర్గీస్.

కన్నప్రేమయొక్క ఉత్కృష్టతను చూపించు మహోజ్వలచిత్రము.

ఇండియాలో ప్రతిచోటను దిగ్విజయముగా ప్రదర్శింపబడుచున్నది.

సుప్రీం పిక్చర్ రిలీజు.

TELE: No. '31449' GRAMS: 'GOELFRIEND'

'ఐశ్వర్యరహస్యము'

మా బాంబేవ్యాపార డెయిలీ రిపోర్టు, వ్యాపారషరతులు చూడుడు.

పేరొందిన పురాతన సంస్థ.

GOEL BROTHERS & CO., LTD.,
(నవసారి హౌంబర్సు, ఫోర్టు, బొంబాయి.)
రెడీ, ఫార్వార్డు, కాటన్, గోల్డు, సిల్వర్, హెస్సియన్, కిరానా వగైరాల డీలర్లు.

పాపులర్ టాయ్‌లెట్ పౌడరు

మీ ముఖానికి మృదుత్వం, తేజస్సును చేకూర్చి సౌందర్యాభివృద్ధికి తోడ్పడుతుంది.

పాపులర్ టాయిలెట్ వర్క్సు,
40, రామకృష్ణన్ వీధి,
జి. టి., మద్రాసు.

14-10-44 ఫ్యాక్టరీ: తిరుచినాపల్లి. Tel: "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు

(మంచి కాంతి గలవి)

రిజిష్టర్డు ట్రేడ్ మార్కు

ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు

(నాణ్యమునకు పేరొందినవి)

షరాపు వర్తకులవద్ద ప్రతిచోటను దొరకును.
రాళ్లపేరినగలు ఆర్డరుకు చేసి యివ్వబడును.

ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు,
షరాపుమర్చంటు, బిగ్‌బజారు, తిరుచినాపల్లి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.